TO-DAY TELANGANA
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
News Channel
నిజం మా నైజం

TO-DAY TELANGANA News Channel
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

**విలేకరులు కావలెను**

మా తెలుగు దినపత్రిక, న్యూస్ ఛానల్‌కు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో, అన్ని మండలాల్లో రిపోర్టర్లుగా పనిచేయాలన్న ఉత్సాహం, మీ ప్రాంత స్థితిగతులపై అవగాహన కలిగిన ఔత్సాహిక యువతీ యువకులకు మా ఆహ్వానం. వివరాలకు సంప్రదించండి.

**98665 32777**

పంచాంగం - 04 జూన్ 2025 - బుధవారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు
జ్యేష్ఠ మాసం - శుక్లపక్షం
సూర్యోదయం - తె. 5:44
సూర్యాస్తమయం - సా. 6:44
తిథి - నవమి రా. 11:56 వరకు
తరువాత దశమి
సంస్కృత వారం - సౌమ్య వాసరః
నక్షత్రం - ఉత్తర ఫల్గుని(ఉత్తర) తె. 3:31o వరకు
తరువాత హస్త - యోగం - వజ్ర ఉ. 8:24 వరకు
కరణం - భాలవ ఉ. 10:53 వరకు, భాలవ ఉ. 10:53 వరకు
వర్జ్యం - ఉ. 8:57 నుండి ఉ. 10:43 వరకు
దుర్ముహూర్తం - ఉ. 11:48 నుండి మ. 12:40 వరకు
రాహుకాలం - మ. 12:14 నుండి మ. 1:52 వరకు
యమగండం - ఉ. 7:22 నుండి ఉ. 8:59 వరకు
గుళికాకాలం - ఉ. 10:37 నుండి మ. 12:14 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:08 నుండి తె. 4:56 వరకు
అమృత ఘడియలు - రా. 7:35 నుండి రా. 9:22 వరకు
అభిజిత్ ముహూర్తం - లేదు

సంపుటి: 2 సంచిక: 218 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ బుధవారం, జూన్ 04 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,

# ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

● ఆపరేషన్ సిందూర్‌కు అందుకే బ్రేక్ ● రాహుల్ గాంధీ విమర్శలు



**భోపాల్, టుడే తెలంగాణ :** ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్‌కాల్ రాగానే ప్రధాని నరేంద్ర మోదీ సరెండర్ అయ్యారని ఆరోపించారు. భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో మంగళవారం నాడు జరిగిన పార్టీ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ-ఆర్ఎస్ఎస్ నేతలపై చిన్న ఒత్తిడి వచ్చినా సరే భయపడి పారిపోతారని

వివరాలు 2లో



# రాగల రెండురోజులు తేలికపాటి వర్షాలు

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

**హైదరాబాద్,టుడే తెలంగాణ :** తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న

వివరాలు 2లో

# రైతులకు రక్షణగా భూ భారతి చట్టం

- రైతులను దగా చేసిన ధరణి పోర్టల్
- అత్యంతం పారదర్శకంగా భూభారతి
- కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి



వివరాలు 2లో

# 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

● వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు ● వర్షాకాల సన్నద్ధతపై సిఎం రేవంత్ సమీక్ష



**హైదరాబాద్,టుడే తెలంగాణ :** అనుకున్న సమయానికంటే మందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు

వివరాలు 2లో



# వరంల్‌లో కరోనా కలకలం

**వరంగల్,టుడే తెలంగాణ :** వరంగల్ జిల్లాలో కరోనా కలకలం సృష్టిస్తోంది. వరంగల్‌లో ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో ఆరుగురుకి కరోనా పాజిటివ్ వచ్చినట్లు- తెలుస్తోంది. తీవ్రమైన దగ్గు, జ్వరం, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగడంతో కరోనా నిర్ధారణ పరీక్ష చేయగా పాజిటివ్ వచ్చినట్లు- తెలుస్తోంది. దీంతో వరంగల్ ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని నెటిజన్లు కోరుతున్నారు. వరంగల్‌ను కంటైన్‌మెంట్ జోన్ ప్రకటిస్తే బాగుంటుందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.



# ఐపిఎల్ విజేత ఆర్‌సిబి

- ఐపీఎల్ ఫైనల్లో పంజాబ్‌పై ఉత్కంఠ విజయం
- 18 వ సీజన్‌లో తీరిన బెంగళూరు కల
- ఫైనల్‌లో తడబడ్డ పంజాబ్
- ఆర్‌సీబీ ఖాతాలో తొలి టైటిల్
- రాణించిన బెంగళూరు బౌలర్లు
- తుది మెట్టుపై కింగ్స్ బోల్తా
- 18 ఏండ్ల కోహ్లీ నిరీక్షణ ఫలించిన వేళ

వివరాలు 2లో

# బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

- దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం
- తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,టుడే తెలంగాణ :** గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది భంగం కలిగిస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో

వివరాలు 2లో



# కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

- నిరసనగా నేడు జాగృతి మహాధర్నా

**హైదరాబాద్,టుడే తెలంగాణ :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా తెలంగాణ జాగృతి భారీ ధర్నాకు పిలుపునిచ్చింది. జూన్ 4న బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ మహాధర్నా ఇందిరా పార్క్ వద్ద జరగనుంది. ఈ ధర్నాను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వయంగా నేతృత్వం వహించనున్నారు. కేంద్ర సంస్థలు కేసీఆర్‌పై టార్గెట్ చేసినట్లు ఆరోపిస్తూ, ఇది రాజకీయ కుట్రగా అభివర్ణిస్తూ జాగృతి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనుంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి కేసీఆర్‌కు నోటీసులు రావడం, దానిపై తెలంగాణ భవనుల నుండి కార్యకర్తల్లో

వివరాలు 2లో

# రేపు తెలంగాణ కేబినేట్ భేటీ


- పలు కీలక అంశలపై చర్చించే అవకాశం



**హైదరాబాద్,టుడే తెలంగాణ :** తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశాలపై చర్చించేందుకు జూన్ 5న కేబినెట్ సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది.

వివరాలు 2లో

**వివాహ శుభాకాంక్షలు**



మీ ఆత్మీయులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు టుడే తెలంగాణ దినపత్రిక మరియు న్యూస్ ఛానెల్ ద్వారా వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం కోసం సంప్రదించండి

జూన్ నెల వరకు ప్రకటనలు ఉచితం

**96522 06777**



# ఐపిఎల్ విజేత ఆర్‌సిబి

- ఐపీఎల్ ఫైనల్లో పంజాబ్‌పై ఉత్కంఠ విజయం
-18 వ సీజన్‌లో తీరిన బెంగళూరు కల
- ఫైనల్‌లో తడబడ్డ పంజాబ్
- ఆర్‌సీబీ ఖాతాలో తొలి టైటిల్
- రాణించిన బెంగళూరు బౌలర్లు
-తుది మెట్టుపై కింగ్స్ బోల్తా
- 18 ఏండ్ల కోహ్లీ నిరీక్షణ ఫలించిన వేళ

ఐపీఎల్ ట్రోఫీ కోసం 18 ఏండ్లుగా వేచి చూస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) కల ఎట్టకేలకు నెరవేరింది. రెండు నెలల పాటు పదిజట్లతో సాగిన ధనాధన్ సమరంలో ఒక్కో మెట్టు అధిగమిస్తూ, ఎదురైన సవాళ్లను దాటుకుంటూ ఫైనల్ చేరిన ఆర్‌సీబీ.. 18వ సీజన్‌లో తమ టైటిల్ కలను నెరవేర్చుకుంది. ఐపీఎల్‌లో ప్రతి సీజన్ ఆరంభానికి ముందు 'ఈ సాలా కప్ నమ్దే' అంటూ హంగామా చేసే అభిమానుల ఆశలను నెరవేర్చుతూ టైటిల్‌ను తొలిసారి ముద్దాడింది. సీజన్ ఆసాంతం దుమ్మురేపిన పంజాబ్ కింగ్స్‌కు మరోసారి ఆఖరి మెట్టుపై నిరాశ తప్పలేదు. బంతితో పాటు బ్యాట్‌తోనూ విఫలమైన ఆ జట్టు రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

## ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ట్రంప్ అక్కడి నుంచి ఫోన్ చేసి చెప్పగానే మోడీ సరెండర్ అయ్యారని విమర్శించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1971 సంక్షోభంలో నిర్ణయాత్మక వైఖరి ప్రదర్శించారని రాహుల్ గుర్తుచేశారు. 1971లో అమెరికా సెవెన్త్ ఫ్లీట్ వచ్చినప్పుడు, నేను ఏమి చేయాలో అదే చేస్తానంటూ ఇందిరాగాంధీ చెప్పారని అన్నారు. కానీ ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ నేతలకు మాత్రం ఇండిపెండెన్స్ సమయం నుంచీ లొంగుబాటు- లేఖలు రాయడం అలవాటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ లొంగిపోదని చెప్పారు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ లొంగిపోయే వ్యక్తులు కారని, సూపర్ పవర్‌లను ఎదిరించి పోరాటం చేశారని చెప్పుకొచ్చారు. కాగా, ఇండియా-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఎవరూ మధ్యవర్తిత్వం చేయలేదని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీ-వల వివరణ ఇచ్చింది. ఇరుదేశాల డీజీఎంఏలు నేరుగా చర్చించి కాల్పుల విరమణకు నిర్ణయించినట్టు- ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన మే 7 నుంచి.. కాల్పుల విరమణ జరిగిన మే 10 వరకూ కేవలం మిలటరీ పరిస్థితిపైనే భారత్, అమెరికా మధ్య సంభాషణలు జరిగాయే కానీ, సుంకాల అశం ఎక్కడా ప్రస్తావనకు రాలేదన్నారు.

## రాగల రెండురోజులు తేలికపాటి వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో జనగామ, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, వికారాబాద్‌తో పాటు- పలు జిల్లాల్లో తేలికపాలి వర్షాలు కురిశాయి.

## కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్న నే పథ్యంలో ఈ మహాధర్నా ప్రాధాన్యత సంత రించుకుంది. ప్ర భుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ మాజీ సీఎం ప్రతిష్టను దెబ్బతీయాలని జరుగుతున్న చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాగృతి ఈ నిరసన చేపడుతోందని కవిత పేర్కొన్నారు. ఈ మహాధర్నాలో జాగృతి కార్యకర్తలు, తెలంగాణ సంస్కృతి సంఘాల ప్రతినిధులు, నాయకులు భారీగా పాల్గొనే అవకాశం ఉంది. అధికార సంస్థల నిర్ణయాలను ప్రశ్నించే స్థాయిలో ఇది కీలక కార్యక్రమంగా మారనుంది.

## 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

(మొదటి పేజీ తరువాయి)

ఒక వ్యవస్థను ఏర్పాటు- చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్‌ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఇక సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలనున్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్‌ఎండీఏ అధికారులతో పాటు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రైతులకు రక్షణగా భూభారతి చట్టం

- రైతులను దగా చేసిన ధరణి పోర్టల్
- అత్యంతం పారదర్శకంగా భూభారతి
- కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి

/ఖమ్మం,జూన్3: రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ-సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ రైతులకు మేలు చేసేలా చట్టాలురూపొందించిందని, గత బిఆర్‌ఎస్ మాత్రం రైతులను దగ చేసే చట్టాలను తెచ్చిందన్నారు. అందుకు ధరణి పోర్టలే నిదర్శనమన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమా ర్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం జూన్ 2 రోజున భూ భారతి చట్టం అమల్లోకి వచ్చింది. భూ సమస్యలను లేకుండా చేసేందుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భూ భారతి చట్టం చరిత్రాత్మకం అని అన్నారు. భూ సంస్కరణలు తెచ్చింది మొదట కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. మొదటి చట్టం కాంగ్రెస్ దే.. రెండో చట్టం కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందేనని స్పష్టం చేశారు. భూ సంస్కరణల చట్టం కూడా కాంగ్రెస్ తీసుకుని వచ్చిందని తెలిపారు. 2020 లో బీఆర్‌ఎస్ ధరణి చట్టాన్ని తీసుకొచ్చింది. ధరణి చట్టంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ చట్టాలు రైతులకు మేలు చేస్తే.. బీఆర్‌ఎస్ చట్టాలు ప్రజలకు ఇక్కట్లను తెచ్చాయన్నారు. ధరణిలో కరెక్షన్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చట్టం చేశారన్నారు. ధరణికి తాళం వేసుకుని కూర్చున్నారు..భూములు కబ్జా చేసి అక్రమాలకు పాల్పడి వాటిని మార్చకుండా చేసేందుకు ధరణికి తాళం వేసేశారు ఆనాటి పెద్దలు అని మండిపడ్డారు. అనాడు బూర్గుల రామకృష్ణ రావు గురించి ఎలా చెబుతామో నేడు పొంగులేటి గురించి కూడా అలా చెప్పుకోవాల్సి ఉంటుంది. గతంలో భూమికి పన్ను కట్టేవాళ్ళము. నేడు అది లేకుండా పోయింది. గతంలో జమాబంది వుండడం ద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పోయింది. అసైన్ మెంట్ కమిటీలు లేకపోవడం వల్ల నష్టం కూడా జరిగిందని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూసమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చింది. భూ సమస్యలు లేని తెలంగాణ కోస ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతుల భూ సమస్యలు తీర్చాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి ఆర్వోఆర్ యాక్ట్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించదని భట్టి అన్నారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసింది. మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలని కోరింది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్లనుంది. ఆయా గ్రామాల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించ నున్నారు. మండలాల వారిగా రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ని ప్రకటించి ఏ రోజున ఏ గ్రామంలో సదస్సు జరుగుతుందనేది ప్రజలకు తెలిసేలా ప్రచారం చేస్తున్నారు. భూ భారతి చట్టం ద్వారా ధరణిలో పరిష్కారం కాని సాదా బైనామా, మిస్సింగ్ సర్వే నంబర్, రైతు వివరాలల్లో తప్పులు, డిజిటల్ సిగ్నిచర్ పెండింగ్, అసైన్డ్ టు పట్టా



క్లాసిఫికేషన్, ప్రోహిబిటెడ్ జాబితా మార్పు, సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, భూసేకరణ సమస్యలు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల మధ్య డిస్ప్యూట్ ఉన్న భూముల మార్పు, తదితర అంశాల కోసం భూ భారతి ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రభాగంలో నిలపాలన్నదే తమ లక్ష్యమని, ప్రజలు ఇచ్చిన శక్తి, ధైర్యంతో ముందుకు వెళుతున్నామని మంత్రి వ్యాఖ్యానించారు. రెవెన్యూ శాఖలో ఉన్న ఇబ్బందులు కష్టాలు ఈ భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. భూ సమస్యలన్నింటికీ భూ భారతి శాశ్వత పరిష్కారమని అన్నారు. అసాధ్యమైన వ్యవస్థలను సరిదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గత పాలకుల హయాంలో ఆర్థిక విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని చక్కదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

## అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికా లోని డాలస్ పర్యటనలో ఉన్న కేటీఆర్.. యూని వర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో, ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యమని చెప్పారు. అమెరికా పోవాలన్నా, చదువు కోవాలన్నా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్లమన్న కేటీఆర్.. ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. చూస్తుండగానే మనిషి జీవితంలో 50 ఏండ్లు పూర్తవుతాయని ఇంత స్వల్ప కాలంలోనే తమ కలలు, ఆకాంక్షలను అందిపుచ్చుకోవాలన్నారు. లక్ష్యం వైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా, మనతోనే ఉన్న వ్యక్తులు వెనక్కి లాగినా నిబద్ధతతో ముందుకు పోవాలని చెప్పారు. రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని తెలిపారు. కానీ 14 సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కేసీఆర్‌పై ప్రశంసల కురిపించారని చెప్పారు. అమెరికాలో చదువుకుని ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కోరారు. మనదేశంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ అనేక అవకాశాలు కూడా ఉన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మేథోవలస (ఇసశ ఉసశ) మన దేశానికి పెను సవాలుగా మారిందని చెప్పారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇకపోతే అక్కడ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్‌లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశరలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు. డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు అనుమతులు ఇచ్చిన నగర అధికారులు, దాతలు, కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా డాలస్ సందర్శనకు వచ్చినవారు ఈ గాంధీ స్మారకస్థలిని సందర్శిస్తూనే ఉన్నారని చెప్పారు.

## బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించ కుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహాదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు- తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్‌ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

## రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు వేదిక కానుంది. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో విశ్లేషణ జరగనుంది. పాత పింఛన్ విధానం, ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీ తదితర అంశాలపై తీసుకునే నిర్ణయాల కోసం ఇది కీలకంగా మారింది. వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ విభాగాలు సమర్పించిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. లోపాల పరిశీలన, బాధ్యుల నిర్ధారణ, తదుపరి చర్యలపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. యువత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలు అంశంపై కూడ కేబినెట్ చర్చించనుంది. ఇందులో భాగంగా యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, స్కిల్లింగ్ కేంద్రాల ఏర్పాటు- వంటి అంశాలు చర్చకు రానున్నాయి.

TO DAY TELANGANA News Channel
టుడే తెలంగాణ

## పోలీసు సిబ్బంది ఒత్తిడిని అధిగమించడానికి
# యోగా శిక్షణా తరగతులు



**టుడే తెలంగాణ : సూర్యాపేట :**
శాంతి భద్రతల రక్షణ, ముఖ్యమైన బందోబస్తులు, పండగల విధులు, ప్రజల రక్షణ, మొదలగు నిత్య విధులతో పని ఒత్తిడి గురవుతున్న పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు పోలీసు సిబ్బందికి యోగా శిక్షణా తరగతులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఎస్పీ గారి ఆదేశాను మేరకు జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఈరోజు యోగా శిక్షణ తరగతులను ప్రారంభించారు, వారం రోజులపాటు పోలీసు సిబ్బందికి మానసిక ఒత్తిడిని అధిగమించే విధంగా యోగా తరగతులు ఉంటాయి. అర్మ్డ్ సిబ్బందితోపాటు విశ్రాంతిలో ఉన్న సిబ్బంది ఈ శిక్షణ తరగతులకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమం నందు AR DSP నరసింహ చారి, యోగ శిక్షకులు పాపిరెడ్డి గురూజీ, RSI లు, సిబ్బంది ఉన్నారు.

# రెవెన్యూ గ్రామ సభలను సమస్యలు ఉన్న రైతులు, ప్రజలు వినియోగించుకోవాలి

**జిల్లాలోని 23 మండలాల్లో 32 గ్రామాల్లో మొదలైన రెవెన్యూ గ్రామసభలు....**
**భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి నూతన రెవెన్యూ చట్టం....**
**రెవెన్యూ సదస్సుకు ఇప్పటివరకు 91 దరఖాస్తులు .....**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్....**



**టుడే తెలంగాణ సూర్యాపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం 20-25 రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రోజు నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా గరిడేపల్లి మండలంలో ఇప్పటికే రెవెన్యూ సధస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు రెవెన్యూ గ్రామాలలో ముందుగా ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం జిల్లాలోని తిరుమలగిరి మండలంలో గల జలాల్ పురం గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. సదస్సులో దరఖాస్తులు స్వీకరణకు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా సదస్సులో దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను అందించాలన్నారు. సదస్సులో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులు వ్రాయడానికి సహకరించాలన్నారు. రెవెన్యూ సదస్సులు పక్కా ప్రణాళికలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల వద్దకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల, ప్రజల నుండి రెవెన్యూ అంశాలపై దరఖాస్తుల స్వీకరిస్తారని, సమస్యలకు సంబంధించిన దరఖాస్తులన్నింటికీ తప్పక రసీదు ఇస్తారని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులను విచారణకు వచ్చిన అధికారులకు గ్రామస్థాయిలో అందరూ సహకరించాలని కలెక్టర్ సూచించారు. భూ భారతి చట్టంలో అధికారుల వికేంద్రీకరణ చేయడం జరిగిందని ఎక్కువ శాతం దరఖాస్తులు తాసిల్దార్, ఆర్డీవో స్థాయిలోనే పరిష్కరించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఈరోజు జరిగిన రెవెన్యూ సదస్సులో రైతుల నుండి 91 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతి, డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, ఆర్డిఓ వేణుమాధవ్, డిపిఓ యాదయ్య, తాసిల్దార్ హరిప్రసాద్ , ఆర్ఐ జాజిరెడ్డి ,జూనియర్ అసిస్టెంట్ అనిత, అజయ్, వినోద్ ,శ్రీశైలం సిబ్బంది పాల్గొన్నారు.

# తడి -పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలి




**టుడే తెలంగాణ సూర్యాపేట :**
100 రోజుల ప్రణాళిక లో భాగంగా 2 వరోజు సూర్యాపేట పట్టణంలోని కోమటి కుంట ఎస్.సి కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రాంతంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి .శ్రీనివాస్ ,అధికారులు,సిబ్బంది పాల్గొని తడి-పొడి చెత్త ని వేరుచేయు విధానము పై గృహ యజమాను లకు ప్రజలకు అవగహన కల్పించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగు ఆయిన సౌకర్యాలు కల్పించుటకు గాను 100 రోజుల ప్రణాళిక ను అమలు చేస్తున్నది అని ఇట్టి ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన అంశంల పై ప్రజలకు అవగాహన కల్పించుట జరుగుతుంది అన్నారు ... 2 వ రోజు కార్యక్రమంలో భాగంగా విధులలో సంచరించు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని చిన్న పిల్లలను కుక్కలకు దూరంగా ఉండేలా చూడాలి అన్నారు..పెంపుడు కుక్కలకు టీకా లు వేయించాలి అన్నారు,వార్డు లలో నీటి సరఫరా కు సంబధించి క్లోరినేషన్ టెస్టు లు చేయడం జరిగింది,వార్డ్ లో నిరుపేద మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘము చేయుటకు ప్రతి పాధించ నయినది..స్ట్రీట్ వెండర్ సంఘలు చేయుటకు సర్వే చేయుట జరిగింది.వార్డు లో వ్యాపారాలు చేయు వాటిని గుర్తించుట జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీ.ఇ.సత్యారావు,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్లశ్రీనివాస్,ఏ.ఇ.తిరుమలయ్య,యేనేపల్లి యాదగిరి,టిఎంసి శ్వేత,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్,సీవోలు ,ఆర్పీలు మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను ప్రజలు
# ప్రశాంతంగా జరుపుకోవాలి
## శాంతికి మారుపేరు సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్



**టుడే తెలంగాణ సూర్యాపేట:** బక్రీద్ పండుగను సోదర భావంతో కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని డిఎస్పి ప్రసన్న కుమార్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం కిరాణం మర్చంట్ ఫంక్షన్ హాల్లో, జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు పీస్ కమిటీ మీటింగ్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట ప్రజలు కుల,మతాలకతీతంగా సుహృద్భావ వాతావరణంలో పండుగలు జరుపుకొనే సంప్రదాయం ఎంతో సంతోషంగా ఉన్నదని అన్నారు. ఈనెల 7 వ తేదీన బక్రీదు పండగ అని దానిని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. సాంప్రదాయాల నుండే చట్టాలు వచ్చాయని తెలిపారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని కుల మతాల మధ్యలో విభేదాలు సృష్టించే వీడియోలు, ఫొటోస్ పెడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా చట్టాన్ని చేతులకు తీసుకోవడం నేరమని అన్నారు.సోషల్ మీడియాలో మత కలహాలను సృష్టించే విధంగా, విషపూరిత పుకార్లను నమ్మవద్దని కోరారు. చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే మీరు పోలీసులకు ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని తెలిపారు. ప్రపంచ మొత్తానికి సూర్యపేట రోల్ మోడల్ గా ఉండాలని అన్నారు. మీకు ఏ సమస్యలు వచ్చినా సూర్యాపేట అధికారులను సంప్రదించాలని అన్నారు. హిందూ, ముస్లిం మతాలకు చెందిన మత పెద్దలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, ఎమ్మార్వో కృష్ణయ్య, వెహికల్ ఇన్స్పెక్టర్ జయప్రకాశ్ రెడ్డి, ఎస్సైలు ఏడుకొండలు, సైదులు, ఆంజనేయులు, ప్రవీణ్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, హిందూ, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్






**టుడే తెలంగాణ సూర్యాపేట :** సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా అంకితభావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు, ఆర్బీఎస్కే వైద్యాధికారులు, ఉప జిల్లా వైద్యాధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. జిల్లాలో ఎక్కడ కూడా డెంగి, చికెన్ గునియా, మలేరియా, టైఫాయిడ్ జ్వరాల వంటి వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య పనులు పక్కాగా జరిగేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని దోమల నివారణకు అన్ని నివాస ప్రాంతాల్లో ఫాగింగ్ చేయించాలని నిల్వ నీరు ఉన్నచోట మురుగు కాలువలలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. రోజువారీగా పిహెచ్ఈఎల్ నుండి సీజనల్ వ్యాధులకు సంబంధించిన కేసులను వివరాలను తెప్పించి ఎక్కడైనా డెంగ్యూ కేసులు నమోదైతే చుట్టుపక్కల అన్ని నివాస గృహాల వద్ద నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడ కూడా తాగునీరు కలుస్తాం కాకుండా నీటి సరఫరాలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. డ్రైడే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 100% బర్త్ ప్లానింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డెలివరీలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చూడాలని, గర్భిణీలకు అన్ని చెకప్ లు జరిపించి సేవలందించాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ టీకా వ్యాది నివారణ కార్యక్రమం క్రమం తప్పకుండా పాటించాలని తెలిపారు. క్షయ, కుష్టు వ్యాధి, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులందరికీ క్రమం తప్పకుండా మందులు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. మెడికల్ ఆఫీసర్లు మధ్యాహ్నం వేళలో తమ పరిధిలోని సబ్ సెంటర్ లను తనిఖీలు చేయాలని రాని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా ప్రమాణాల ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చంద్రశేఖర్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కోటిరత్నం, డిప్యూటీ డిఎంహెచ్వో కోదాడ జయమానూరి, డాక్టర్ నాజ్య, డాక్టర్ శ్రీశైలం, వైద్య అధికారులు, ఆర్ బి ఎస్ కే సిబ్బంది, ప్రోగ్రామ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు మరియు వాటిని తయారు చేయు పరికరాలు సీజ్. ముగ్గురు నిందితుల అరెస్ట్

**జిల్లా తిరుమలగిరి పోలీసుల,**
**వ్యవసాయ శాఖ అధ్వర్యంలో తనిఖీలు.**
**తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు రూ.4,62,000/- విలువైన 308 నకిలీ పత్తి విత్తనాలు సీజ్. (గడ్డిమందు తట్టుకునే విత్తనాలు అంటూ), వాటిని తయారు చేయు ప్రాస్సెసింగ్ మోటార్ మరియు ప్లాస్టిక్ డ్రమ్ము, యాసిడ్ క్యానులు-15, షైన్ స్టార్ 03-డబ్బాలు స్వాదినం, ముగ్గురు నింధితులను**
**అరెస్ట్ చేసిన తిరుమలగిరి పోలీసులు.**
**నకిలీ విత్తనాలు అమ్మి వ్యవసాయానికి,**
**రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు.**
**నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ నమోదు చేస్తాం.**







**టుడే తెలంగాణ సూర్యాపేట ప్రతినిధి :** రైతులు విత్తన నాణ్యతను తనికి చేసుకోవాలి, వ్యసాయ అధికారుల సలహాలు తీసుకోవాలి, కాంపిణి లేబుల్ ఉన్న విత్తనాలు, నమ్మకమైన డీలర్స్ వద్ద విత్తనాలు కొనుగోలు చేయడం మేలు.
విడి విత్తనాలతో అధిక నష్టం. నరసింహ, ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా జిల్లా పోలీసు కార్యలయం నంధు నిర్వహించిన మీడియా సమా వేశంలో కేసు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఎస్పీ గారి వెంట అదనపు ఎస్పీ రవిందర్ రెడ్డి, ప్రసన్న కుమార్, ఇన్స్పెక్టర్ శివ కుమార్, తిరుమలగిరి వెంకటేశ్వర్లు, హరికృష్ణ, , తిరుమలరి సిబ్బంది ఉన్నారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల పరిధిలో నకిలీ పత్తి విత్తనాలు తయారు చేసి విక్రయిస్తున్న నింధితుడిని, వాటిని తీసుకపోయి విక్రయిస్తున్న మరో ఇద్దరు నిందితులని తిరుమలగిరి పోలీస్ వారు మంగళవారం రోజున నమ్మదగిన సమాచారం పై ఏ1 నింధితుని కౌలు భూమి నంధు తనికి అరెస్టు చేసినారు, సుమారు 4,62,000/- లక్షల విలువైన 308 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, వాటిని తయారు చేయడానికి ఉపయోగించిన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 116/2025 318(4) 19 1966, వావషె 15(1) 1986 ప్రకారముగా కేసు నమోదు. రైతులకు వ్యవసాయానికి నష్టం కలిగే విధంగా నకిలీ విత్తనాలు అమ్మితే భారతీయన న్యాయ సంహిత, నిత్యవసర సరుకుల దుర్వినియోగం చట్టం, ఎనిమల్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తాం, నమోదు చేస్తాం అన్నారు. ఇలాంటి నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి అరుగాలం కష్ట పడి ఒక్కరైతు కూడా నష్టపోవద్దు అని కోరారు.

**నిందితుల వివరాలు** 1 సింగారపు యాదగిరి స్వామి వయస్సు 50 సంవత్సరాలు, అగ్రికల్చర్ కోటిలింగాల కాలనీ, తిరుమలగిరి మున్సిపాలిటీ మరియు మండలం, సూర్యాపేట జిల్లా.
2. లొడంగి నవీన్ వయస్సు 25 సంవత్సరాలు, అగ్రికల్చర్ నందపురం గ్రామం తిరుమలగిరి మున్సిపాలిటీ మరియు మండలం, సూర్యాపేట జిల్లా
-3.చిత్తలూరి సోమనారాయణ, వయస్సు 60 సంవత్సరాలు, వ్యవసాయం చిర్రగూడూరు గ్రామం అడ్డగూడూరు మండలం, యాదాద్రి భోనగిరి జిల్లా సూర్యపేట జిల్లా , తిరుమలగిరి టౌన్ మరియు మండలానికి చెందిన సింగారపు యాదగిరిస్వామి తండ్రి రంగయ్య అను వ్యక్తి తిరుమలగిరి శివారులో తన భూమి చుట్టు ఉన్న వారి భూములు కౌలుకు తీసుకొని, ప్రత్తి పంట సాగు చేసుకుంటూ, ఎక్కువ దిగుబడి రాక, పండించిన పత్తి నుండి గింజలు వేరు చేసి, వాటిని పత్తి విత్తనాలు తయారు చేయవచ్చు అని యూట్యూబ్ లో చూసినాడు, ఆ విదంగా చేసి వాటిని ఒరిజినల్ విత్తనాలు అని నమ్మించి రైతులకు అమ్ముకొని డబ్బులు సంపాదించుకోవాలని ఉద్దేశంతో, అతను అనుకున్న ప్రకారం అతను పండించిన పత్తి నుండి పత్తి గింజలు తీసి, నకిలీ పత్తి విత్తనాలు తయారు చేయడానికి కావలసిన సామగ్రి, అనగా 3 ఫేజ్ వ మోటార్, దానిని కలపడానికి డ్రమ్ములు, సల్ఫ్యూరిక్ యాసిడ్ క్యానులు మరియు పత్తి గింజలు రంగు రావడానికి షైన్ స్టార్ డబ్బాలు తీసుకవచ్చి, ఎవ్వరికీ అనుమానం రాకుండా అతను లీజుకు తీసుకున్న వ్యవసాయ భూమి వద్ద పెట్టి, సుమారు 308 ల పై చిలుకు నకిలీ పత్తి విత్తనాలు తయారు చేసినాడు. అతని పరిచయం ఉన్న నందాపురం గ్రామానికి చెందిన నవీన్ మరియు చిర్రగూడూరు గ్రామానికి చెందిన సోమనరాయణలకు కలిసి, అతని వద్ద పత్తి గింజలు ఉన్నాయి, వాటిని తయారు చేసినాను, ఎక్కువ దిగుబడి వస్తాయి, కంపెనీకి కన్నా తక్కువ రేటుకు ప్యాకెట్ 1500 రూపాయలకు అమ్ముతాను, వాటిని తీసుకపోయి ఎక్కువ రేటుకు అమ్ముకొమ్మని చెప్పి, వారికి మొదటగా 10 కేజీల చొప్పున ఇద్దరికీ ఇచ్చినాడు, వారు వాటిని అమ్మి, మళ్ళీ కావాలి అని చెప్పడంతో లోడంగి నవీన్ కు మరొక 50 లు మరియు చిత్తలూరి సోమ నారాయణ కి కూడా 40 ల నకిలీ విత్తనాలు అమ్మినాడు, పోలీసులకు అందిన పక్కా సమాచారంతో తిరుమలగిరి పోలిస్ వారు నిందితుల వ్యవసాయ భూముల వద్ద మరియు ఇండ్లలో దాడి నిర్వహించగా విక్రయాలకు సిద్దంగా వున్న నకిలీ పత్తి విత్తనాలతో పాటు, వాటిని తయారు చేయడానికి ఉపయోగించిన పరికరాలు స్వాదినం చేసుకుని ముగ్గురు నింధితులను అదుపులోకి తీసుకున్నారు.
నకిలీ విత్తనాలను విక్రయిస్తే పీడీ యాక్ట్ అన్నదాతను నమ్మించి మోసం చేసి నకిలీ విత్తనాలను విక్రయిస్తే సహించేది లేదని, ఎవరైన నకిలీ విత్తనాలను, విక్రయించిన, సరఫరా చేసిన వారిపై పీడీ యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని. ఎవరైన నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడు తాయని సూర్యాపేట జిల్లా నరసింహ తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాల నివారణకోసం, గుర్తింపు కోసం లా అండ్ ఆర్డర్ పోలీసు తో పాటుగా టీమ్ పని చేస్తుంది, వ్యవసా య అధికారులతో కలిసి సమన్వయంగా పని చేస్తున్నాము, గతంలో ఈ రకమైన నేరాలకు పాల్పడ్డ నిందితులపై కూడా దృష్టి పెట్టాం, అలవాటుగా నకిలీ విత్తనాల సరఫరా చేస్తూ నేరా లకు పాల్పడితే పిడి యాక్ట్ తప్పదు అని ఎస్పి గారు హెచ్చరి ంచారు. నకిలీ విత్తనాలు సీజ్ చేసిన కేసులో బాగా పని చేసిన ఇన్స్పెక్టర్ శివ కుమార్, హరికృష్ణ, వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ లు విద్యా సాగర్ రావు, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, కర్ణాకర్, కానిస్టేబుల్ ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్, మహిళా హెూమ్ గార్డ్ మంజుల ఉన్నారు, తిరుమలగిరి పోలీసు అధికారులను మరియు సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు.

TO-DAY TELANGANA News Channel

# దూరవిద్య ఎంసీఏ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఉస్మానియా యూనివర్సిటీ దూర విద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి రామ్ రెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్ సీడీఈ) ద్వారా అందించే ఎంసీఏ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ అన్ని సెమిస్టర్ లో మెయిన్, బ్యాక్‌లాగ్ ప్రాక్టికల్ పరీక్షలను ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ లో చూసుకోవాలని సూచించారు.బీఈ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది




ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓయూ వెబ్‌సైట్

బీఈ (ఏఐసీటీఈ) రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్ లాగ్, బీఈ (సీబీసీఎస్), బీఈ (నాన్ సీబీసీఎస్) బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును ఈ నెల 13వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు.రూ. 200 అపరాధ రుసుముతో 17వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు లో చూసుకోవాలని సూచించారు.

# బీఈ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈ (ఏఐసీటీఈ) రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్ లాగ్, బీఈ (సీబీసీఎస్), బీఈ (నాన్ సీబీసీఎస్) బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును ఈ నెల 13వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు.రూ. 200 అపరాధ రుసుముతో 17వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ లో చూసుకోవాలని సూచించారు.బీఈ కోర్సుల వన్‌టైమ్ ఛాన్స్ పరీక్షా ఫీజు స్వీకరణఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని విభాగాల బీఈ కోర్సులు పూర్తి చేసి బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు మిగిలిపోయిన వారికి వన్ టైమ్ చాన్స్ కల్పించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.



ఈ మేరకు ఓయూ అకాడమిక్ సెనేట్ స్టాండింగ్ కమిటీ అనుమతించిందని చెప్పారు. 2000 సంవత్సరం తరువాత ఆయా కోర్సుల్లో చేరినవారు సైతం తమ బ్యాక్ లాగ్ పరీక్షలకు హాజరయ్యేందుకు అవకాశమిచ్చామని తెలిపారు. ఈ కోర్సుల అన్ని సెమిస్టర్ల పరీక్షా ఫీజును ఈ నెల 13వ తేదీలోగా చెల్లించాలని సూచించారు. రూ.200 అపరాధ రుసుముతో కలిపి 17వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించవచ్చని తెలిపారు.అన్ని కోర్సుల పరీక్షలకు సాధారణ పరీక్షా ఫీజుతో పాటు పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న సిలబస్, పరీక్షా విధానంలోనే వారు పరీక్షలకు హాజరుకావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ లో చూసుకోవచ్చని సూచించారు.

# ఉగ్రవాదులతో సంబంధాలు ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులను తొలగించిన జమ్ము కశ్మీర్ ప్రభుత్వం

**పాక్** కోసం గూఢచర్యం వ్యవహారం ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురు భారతీయులు అరెస్టైన విషయం తెలిసిందే. తాజాగా ఉగ్రవాదులతో సంబంధాలు్న పలువురు ప్రభుత్వ ఉద్యోగుల పై జమ్ము కశ్మీర్ ప్రభుత్వం వేటు వేసింది.పోలీస్ కానిస్టేబుల్ ఇష్ఫాక్ నసీర్, స్కూల్ టీచర్ అజాజ్ అహ్మద్ , ప్రభుత్వ వైద్య కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ వసీమ్ అహ్మద్‌ఖాన్.. ఈ ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుంచి తొలగించింది. ఈ మేరకు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ముగ్గురు ఉద్యోగులకు లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిద్దీన్ ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు తేలడంతో చర్యలు తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరు ఉగ్రవాదులకు సరకులు అందజేయడం, ఆయుధాల స్మగ్లింగ్, భద్రతా దళాలకు వ్యతిరేకంగా ఉగ్రవాద కార్యకలాపాలకు సాయం చేయడం వంటివి చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ ముగ్గురుని అధికారులు జైలుకు తరలించారు.ఇష్ఫాక్ నసీర్.. 2007లో రాష్ట్ర పోలీసు శాఖలో చేరాడు. అతని సోదరుడు ఆసిఫ్ నసీర్ 2019లో జరిగిన ఓ ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. అతను పాక్‌లో శిక్షణ పొందిన



లష్కరే తోయిబా ఉగ్రవాది. ఆయుధాల అక్రమ రవాణా కేసు దర్యాప్తు సందర్భంగా అతని ఉగ్రవాద సంబంధాలు బయటపడ్డాయి. అతని మరణంతో ఇష్ఫాక్ నసీర్ ఉగ్రకార్యకలాపాలను కొనసాగించాడు. లష్కరే తోయిబాకు ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదకద్రవ్యాలు సరఫరాకు సాయం చేసేవాడు.అజాజ్ అహ్మద్.. 2011లో విద్యాశాఖలో టీచర్‌గా ఉద్యోగంలో చేరాడు. అతడికి హిజ్బుల్ ముజాహిద్దీన్ ఉగ్ర సంస్థతో సంబంధాలు ఉన్నాయి. కశ్మీర్‌లోని పూంచ్ ప్రాంతంలో చురుగ్గా పనిచేస్తూ ఉగ్రవాదులకు ఆయుధాలు, మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేసేందుకు సాయం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. 2023లో పోలీసులు నిర్వహించిన సాధారణ తనిఖీల్లో అతడు, అతడి మిత్రుడు దొరికిపోయారు. అతడికి పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని హిజ్బుల్ హ్యాండ్లర్ నుంచి ఆయుధాలు వచ్చినట్లు గుర్తించారు. వాటిని డెలివరీ చేసేందుకు వెళుతుండగా.. పోలీసులు పట్టుకున్నారు. అతని నుండి హిజ్బుల్ పోస్టర్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.వసీమ్ అహ్మద్ ఖాన్.. 2007లో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చేరాడు. ప్రస్తుతం అతను శ్రీనగర్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. ఇతడు లష్కరే, హిజ్బుల్ ఉగ్ర సంస్థల కోసం పనిచేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అతడికి ఉగ్రవాద సంబంధాలు ఉన్నట్లు 2018లో ఆగస్టులో బయటపడింది. శ్రీనగర్‌లోని బట్‌మాలూ వద్ద ఉగ్రదాడిపై విచారణ సమయంలో ఇతడిని తొలిసారి అరెస్ట్ చేశారు. జమ్ముకశ్మీర్‌లో సంచలనం సృష్టించిన జర్నలిస్ట్ సుజాత్ బుఖారీ, అతని ఇద్దరు గార్డుల హత్యకు కుట్రలో ఇతడి హస్తం ఉంది. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను ఘటనా స్థలం నుంచి తప్పించేందుకు ఇతడే సాయం చేసినట్లు గుర్తించారు.

# సంగీతంలో తండ్రీకూతుళ్ల గిన్నిస్ రికార్డు

**బండ్లగూడ, జూన్ 3:** హైదరాబాద్‌లోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అరుణోదయ నగర్ కాలనీకి చెందిన దాసరి సురేశ్ బాబు, అతని కుమార్తె రియా రోస్లిన్ సంగీతంలో గిన్నిస్ రికార్డు సృష్టించారు. ఆన్‌లైన్ కీబోర్డు మెలోడీ పోటీల్లో విజయం సాధించారు. ఈ పోటీలో 18 దేశాల నుంచి 1046 మంది కంటెస్టెంట్‌లు పాల్గొనగా.. దాసరి సురేశ్ బాబు, రియా విజయం సాధించారు. ఈ నేపథ్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారి రిచర్డ్ స్టెన్నింగ్స్ వీరి ప్రతిభను గుర్తించారు.కాగా, సురేశ్‌బాబు ప్రస్తుతం ఒక సాఫ్ట్‌వేర్



కంపెనీలో సీనియర్ మేనేజర్‌గా పనిచేస్తుండగా.. రియా డాన్‌బాస్కో పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. సంగీతంపై ఆసక్తితో ఇద్దరూ హాలెల్ మ్యూజిక్ స్కూల్‌లో శిక్షణ తీసుకున్నారు. ఈ క్రమంలోనే కీబోర్డు మెలోడీ పోటీల్లో పాల్గొని విజయం సాధించి గిన్నిస్ రికార్డు సృష్టించారు. ఈ నేపథ్యంలో ఈ తండ్రీకూతుళ్లను బండగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కలిసి అభినందించారు. వారిని శాలువాతో సత్కరించారు.

# రోడ్డు కబ్జా చేసి.. అడ్డంగా గేటు నిర్మాణం.. కోకాపేటలో వింత కబ్జా!

**మణికొండ, జూన్ 3:** కబ్జాలకు కాదేది అనర్హం అన్నట్లుగా.. హైదరాబాద్‌లోని కోకాపేటలో ఏకంగా రోడ్డునే కబ్జా చేసేశారు. మాస్టర్ ప్లాన్‌లో ఉన్న రహదారిని కబ్జా చేసిన ఓ నిర్మాణ సంస్థ.. అక్కడ ఓ గేటును కూడా నిర్మించింది. ఆక్రమణలను అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం సైతం వారికి కొమ్ముకాస్తుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. నార్సింగి మున్సిపాలిటీలో పరిధిలోని కోకాపేట గోల్డెన్‌మైల్ కాలనీ సమీపంలోని కొత్తచెరువు ఎగువ ప్రాంతంలోని సర్వేనెంబరు 102లో మాస్టర్‌ప్లాన్ ప్రకారం వంద అడుగుల రహదారి ఉంది. గత ఆరు నెలల కిందట వరకు ఆ రహదారిపై రాకపోకలు కొనసాగాయి. ఇదే రహదారిపై మున్సిపాలిటీ నిధులతో సగానికి పైగా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఇదిలా ఉండగా మూడు నెలల క్రితం ఈ రహదారి మధ్యలోనే ఓ నిర్మాణ సంస్థ గేట్లను ఏర్పాటు చేసి రాకపోకలను నిలిపివేసింది. ఇదేమిటని స్థానికులు ప్రశ్నిస్తే తామంతా మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడుకున్నాం.. కబ్జాలకు కాదేది అనర్హం అన్నట్లుగా.. హైదరాబాద్‌లోని కోకాపేటలో ఏకంగా రోడ్డునే కబ్జా చేసేశారు. మాస్టర్ ప్లాన్‌లో ఉన్న రహదారిని కబ్జా చేసిన ఓ నిర్మాణ సంస్థ.. అక్కడ ఓ గేటును కూడా నిర్మించింది. ఆక్రమణలను అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం సైతం వారికి కొమ్ముకాస్తుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం



చేస్తున్నారు. ఎవ్వరికీ సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదంటూ సమాధానం ఇస్తున్నారని స్థానికులు తెలిపారు. ప్రజలు రాకపోకలు సాగించే రహదారిని మూసివేయడమే కాక ప్రశ్నించిన వారిపై సెక్యూరిటీ గార్డులతో అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు.ఈ నిర్మాణ రంగ సంస్థ సెల్లారు తవ్వడంతో రహదారి పూర్తిగా కుంగిపోయిందని.. దానికి మరమ్మతు చేయాల్సి ఉండగా మున్సిపాలిటీ అధికారులే తమను గేట్లు ఏర్పాటు చేసుకోమన్నారంటూ సదరు నిర్మాణదారులు చెబుతుండటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతా కలిసి రాకపోకలను నిలిపివేసి అడ్డంగా గేటు పెట్టి రహదారిని కమ్మేసి అమ్మేసేందుకు వ్యూహాలు రచిస్తున్నారా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొందరేమో సర్కారు భూములను అప్పగించేస్తే.. మరికొందరు రహదారులను అప్పగించే సంస్కృతిని చాటుకోవడం వెనుక ఆంతర్యమేమిటనే విమర్శలు తలెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు సకాలంలో స్పందించి ప్రజల రాకపోకలకు అడ్డంగా రహదారిలో గేటును ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకుని సజావుగా రాకపోకలకు అవకాశం కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# భూ భారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 03 :** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి సదస్సు ఎంతగానో దోహద పడుతుందని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి మండలంలోని మెహర్ నగర్, జగత్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను స్వీకరించి పరిశీలించి పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. భూ భారతి చట్టం అప్పీలు వ్యవస్థను అమలు చేస్తుందని, భూ సమస్యలు ఉన్న రైతులందరూ సదస్సును వినియోగించుకో వాలన్నారు.కొత్త పాస్ బుక్‌లో పేరు తప్పులు పడ్డా, నమోదు కాక, సాదా బైనామా కబ్జాలో ఉన్నా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం వెలువరించే



మార్గదర్శకాలను అనుసరిస్తూ సాదాబైనామా పీఓటీలను క్రమబద్ధీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసీల్దర్ పి.శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ నాగేశ్వరరావు, ఎంఆర్ఐ లు గుత్తా వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాక మల్లేశ్ యాదవ్, నాయకులు ఏర్పుల శ్రీనివాస్, ఆకుల వెంకటేశ్, ఎటెందర్ రెడ్డి పాల్గొన్నారు.

# సాదాబైనామాలకు దరఖాస్తుల వెల్లువ తాసీల్దార్ ప్రమీల

**త్రిపురారం, జూన్ 03 :** రెవెన్యూ సదస్సుల్లో సాదాబైనామాల దరఖాస్తులు అధిక సంఖ్యలో వస్తున్నట్లు నల్లగొండ జిల్లా త్రిపురారం తాసీల్దార్ గాజుల ప్రమీల తెలిపారు. భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులో భాగంగా తొలిరోజు మంగళవారం మండలంలోని పెద్దదేవులపల్లి, అంజనపల్లి గ్రామాల్లో నిర్వహించిన రైతు సదస్సుల్లో సాదాబైనామాల దరఖాస్తులు, లావోని పట్టాల దరఖాస్తులు అధిక సంఖ్యలో వచ్చినట్లు చెప్పారు. పెద్దదేవులపల్లి గ్రామంలో 213, అంజనపల్లి గ్రామంలో 324 దరఖాస్తులు రైతులు అందించడం జరిగింద న్నారు.ధరణిలో మిస్ అయిన సర్వే నంబర్లకు సంబంధించిన దరఖాస్తులు కూడా అందా యన్నారు. ఇట్టి దరఖాస్తులను రైతు సదస్సుల అనంతరం విచారణ జరిపి కలెక్టర్‌కు అందిం




చనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాసీల్దార్ శ్రీదేవి, ఆర్ఐలు గుండెబోయిన సైదులు, బ్రహ్మదేవర సంతోష, సీనియర్ అసిస్టెంట్ కల్పన, ముత్యమమ్మ, రేణుక, సంపత్, రమేశ్, ముడిమల్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అవిరెండ్ల వీరయ్య, గజ్జల నారాయణమ్మ, ఆయా గ్రామాలకు సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

# సాగులో ఆధునిక పద్ధతులు అవలంభించాలి : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**మునుగోడు, జూన్ 03 :** మన కష్టం మనం చేసుకుంటూ ఆత్మగౌరవంతో జీవించేదే వ్యసాయమని, సాగులో ఆధునిక పద్ధతులు అవలంభిస్తూ రైతులు అధిక దిగుబడులు పొందాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడు మండల కేంద్రంలోని రైతు వేదికలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువ రైతులకు పంటల సాగు మెలకువలపై ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన యువ రైతుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యానవన శాఖ, రైతులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా దశల వారీగా పరిస్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేస్తూ ఎక్కువ దిగుబడిని సాధిస్తున్న యువ రైతులను ఎమ్మెల్యే సన్మానిం




చారు. ఈ సమావేశంలో ఆధునిక పద్ధతులను అనురిస్తూ సాగు చేస్తూ అధిక దిగుబడిని,అధిక రాబడిని పొందుతున్న యువరైతుల విజయగా థలను ఇతర రైతులకు పరిచయం చేశారు. ఉద్యానవన శాఖ సలహాలు, సూచనలతో వ్యవసాయం చేస్తే అధిక రాబడి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ, వ్యవసాయశాఖ అధికారులు, ప్రజా ప్రనిదులు, యువ రైతులు పాల్గొన్నారు

# శర్మిష్ఠ పనోలికి బెయిల్ నిరాకరించిన కలకత్తా హైకోర్టు



**కలకత్తా** హైకోర్టు లో 22 ఏళ్ల న్యాయ విద్యార్థిని ఇన్‌స్టా ఇన్‌ఫ్లూయెన్సర్ శర్మిష్ఠ పనోలి కి చుక్కెదురైంది. ఆమెకు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. దేశంలో వాక్ స్వాతంత్ర్యం ఉన్నదని, అయితే అది ఏ ఒక్కరి మత ప్రయోజనాల ను దెబ్బతీయడాన్ని అనుమతించదని వ్యాఖ్యానించింది.కేసు తదుపరి విచారణను కోర్టు జూన్ 5కు వాయిదా వేసింది. ఆరోజు కేసుకు డైరీని సబ్మిట్ చేయాలని కలకత్తా పోలీసులను ఆదేశించింది. కాగా శర్మిష్ఠ పనోలి ఆపరేషన్ సింధూర్ సందర్భంగా ఓ వీడియోను తన ఇన్‌స్టా ఖాతాలో పోస్టు చేసింది. ఆపరేషన్ సింధూర్‌పై బాలీవుడ్ ప్రముఖులు స్పందించకపోవడాన్ని ఆ వీడియోలో ప్రశ్నించింది. అయితే ఆ వీడియో ఓ మతాన్ని అవమానించేలా ఉందని విమర్శలు రావడంతో ఆమె డిలీట్ చేసింది. తన వీడియో ఎవరినైనా నొప్పించి ఉంటే క్షమించాలని కోరింది.అయినా కలకత్తా పోలీసులు ఆమెపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత ట్రయల్ కోర్టులో హాజరుపర్చగా జూన్ 13 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ట్రయల్ కోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ పనోలి తరఫు న్యాయవాది కలకత్తా హైకోర్టులో పిటిషన్ వేశారు. కానీ కలకత్తా హైకోర్టు కూడా ట్రయల్ కోర్టు తీర్పునే సమర్థించింది. పనోలీకి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.

# వృధానీటి వినియోగం చేపట్టాల్సిందే !

అభివృద్ధి అంటే ఆర్థికాభివృద్ధి మాత్రమే అని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. ÷ాష్ట్ర సమగ్ర అభివృద్ధికి జలవనరులు దోహదపడతాయి. వృధాగా పోతున్న నీటిని వాడుకోవాల్సిందే. బీళ్లకుమళ్లించాల్సిందే. అందుకు నదుల అనుసంధానం ముఖ్యం. ఎక్కడో ఒకచోట దీనికి అడుగు పడాలి. గోదావరి నదీ జలాలతో తెలుగు రాష్ట్రాలను సమగ్రంగా అభివృద్ధి చేయవచ్చు. అయితే ఇప్పటి వరకు కట్టిన ప్రాజెక్టులు ఏవీ గోదావరి జలాల వినియోగంలో పెద్దగా ఉపయోగపడడం లేదు. కాళేశ్వరం కేవలం ఎత్తిపోతలుకావడంతో దానివల్ల నీటిని నిల్వ చేయలేము. కేవలం పోలవరం మాత్రమే నీటిని నిల్వ చేయగలదు. విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం హడావిడి చేసింది. రూ.33 వేల కోట్లతో చేయవలసిన పునరావాస పనులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. నూతన ప్రభుత్వం వాస్తవాలను ప్రజలకు వివరించి, పునరావాసంతో సహా ప్రాజెక్టును పూర్తి చేయాలి. గోదావరి నదీ జలాలను కృష్ణానదికి తరలింపుపై నిపుణులతో, అఖిలపక్షాలతో చర్చించిన తరువాత నిర్ణయాలు చేయాలి. బనకచర్లపై అనుమానాలు తొలగించాలి. కేంద్రానికి నివేదిక సమర్పించిన ఎపి ప్రభుత్వం తెలంగాణతో కూడా చర్చించి అనుమానాలు నివృత్తిచేసుకోవాలి. నీటిని ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు చర్చించాలి. ఇకపోతే ఉత్తరాంధ్రాలో వంశధార, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుల ను పూర్తి చేయాలి. ప్రకాశం జిల్లాకు ప్రాణప్రదమైన వెలిగొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. కానీ ఆ దిశగా కార్యాచరణ సాగలేదు. 1956లో ఏర్పడిన ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధిని హైదరాబాద్ చుట్టూ కేంద్రీకృతం చేశారు. ప్రభుత్వరంగంలో భారీ పరిశ్రమలు, ఫార్మాస్యూటికల్ కంపెనీలు, ఐ.టి పరిశ్రమలు, కేంద్ర కార్యాలయాలన్నీ హైదరాబాదు లోనే అభివృద్ధి చేశారు. రాష్ట్ర విభజన తరువాత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజధాని అమరావతి పేరుతో కేంద్రీకరణకు పూనుకున్నది. రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూసమీకరణ, నవ నగరాల నిర్మాణ ఆలోచనలు, సింగ్‌పూర్ కంపెనీలతో స్టార్టప్ ఒప్పందం, స్విస్ ఛాలెంజ్ పద్ధతి, ప్రైవేటు సంస్థలకు భూముల కేటాయింపు మొదలైన చర్యలన్నీ చేపట్టింది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం,



రాయలసీమలో కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించి, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విభజన చట్టంపేర్కొన్నది. ఇతర జిల్లాలలో కూడా అనేక ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. ప్రకాశం, గుంటూరు జిల్లాలో పల్నాడు ప్రాంతం, తూర్పు గోదావరి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం, పశ్చిమ గోదావరి జిల్లాలో గిరిజన ప్రాంతం, కృష్ణా జిల్లాలో ఎ. కొండూరు, గంపల గూడెం వంటి ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. విభజన చట్టంలో చెప్పిన విధంగా కడప ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నం/ రామాయపట్నం ఓడరేవు ప్రభుత్వ రంగంలో నిర్మాణం జరగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. నీటి వనరుల ఆధారంగా వ్యవసాయం, వెనుకబాటు తనం ఆధారంగా పరిశ్రమలు స్థాపించి నప్పుడే సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. అందుకు చంద్రబాబు ప్రభుత్వం కంకణం కట్టుకోవాలి. ఇకపోతే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత మళ్లీ రాజధాని అమరావతికి ప్రాణప్రతిష్ట జరగడంతో పాటు..టెండర్లు ఖరారు కావడంతో పనులు వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. రాజధాని అన్నది రాష్ట్రానికి, దేశానికి వెన్నముక లాంటిది. అదే లేకుంటే ఏం జరిగిందో గత ఐదేళ్ల జగన్ పాలనలో చూశాం. రాజధాని నిర్మిణం పూర్తయివుంటే ఆర్థిక లావాదేవీలు సాగుతాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగు తాయి. ఇవేవీ పట్టని జగన్ ఐదేల్ల పాటు రాజధాని పేరుతో డ్రామాలు ఆడారు. రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం దాటింది.రెండు రాష్ట్రాల్లో పనితీరులో భేదం స్పష్టంగా కనిపిస్తోంది. ఉమ్మడి రాజధానికి కాలం చెల్లడంతో ఎపికి అమరావతిని చంద్రబాబు ప్రతిపాదించారు.ఆయన ఏది చూసినా ముందుచూపుతో చేస్తారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చేస్తారు. అందుకు హైదరాబాద్‌లో ఐటి విస్తరణకు వేసిన పునాది చూడవచ్చు. ఇవాళ హైదరాబాద్ ఇంతగా అభివృద్దిలో దూసుకుపోవడానికి చంద్రబాబు వేసిన తొలి అడుగే అని చెప్పక తప్పదు. ఐదేళ్ల జగన్ పాలనలో రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయింది. ఉమ్మడి ఎపితో పోలిస్తే తెలంగాణలో కొన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కళ్లకు కట్టాయి. ఉమ్మడి హైదరాబాద్‌లో పదేళ్లు ఉండే వీలున్నా..అమరావతి కోసం ఆనాటి సిఎం చంద్రబాబు మకాం మార్చారు. అమరావతి కోసం నానా కష్టాలు పడ్డారు. అద్భుత నగరంగా.. హైదరాబాద్‌ను తలదన్నేలా నిర్మించాలన్న సంకల్పాన్ని ప్రకటించారు. కానీ ఆయన కలలు కల్లలు అయ్యాయి. అధికారం కోల్పోవడంతో అమరావతని కాలదన్నారు. హైదరాబాద్ లో జరిగిన అభివృద్దిని దృష్టిలో పెట్టుకుని మరో విశ్వనగరం నిర్మించాలన్న చంద్రబాబు కలలు సాకారం కాలేదు. ఇప్పుడు తిరిగి కూటమి అధికారంలోకి రావడంతో రానున్నమూడేళ్ల కాలంలో అమరావతి పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్దం అయ్యాయి. అమరావతితో పాటు, పోలవరం పూర్తి చేస్తే ఎపికి మహర్దశ పట్టనుంది. ఇదే సందర్భంలో గత జగన్ ప్రభుత్వంలో కాకుండా..అభివృద్ది పేరుతో డబ్బుల పందేరానికి ఇక చెల్లుచీటి పలకాలి. లేకుంటే ఖజానా గుల్ల కాగలదు. ఎపిలో దశాబ్ద కాలంగా రాజధాని లేకుండా నెట్టుకు వచ్చారు.. రాజధాని ఏదంటే చెప్పలేని దైన్యంలో ప్రజలు ఉన్నారు. అమరావతి ఆగిపోయింది. పోలవరం నిలిచి పోయింది. భోగాపురం వరుసగా శంకుస్థాపనలకే పరిమితం అయ్యింది. ఈ క్రమంలో మళ్లీ అన్నీ పనులు వేగంగా పుంజుకుంటున్నాయి. రానున్న ఐదేళ్లలో ఎపి రూపురేఖలు మారుతాయనడంల సందేహం లేదు. మచిలీపట్టణం తదితర పోర్టులకు కూడా ఇప్పుడే అడుగులు పడ్డాయి. పదేళ్లలో ఎక్కడా గుర్తించదగ్గ అభివృద్ది కానరాలేదు. ఓ రకంగా తెలంగాణతో పోలిస్తే అన్నింటా వెనకబాటే కనిపిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తాయి. అందుకే ప్రజలు తిరిగి తెలుగుదేశం కూటమికి అధికారం కట్టబెట్టారు. తెలంగాణలో 24 గంటల కరెంట్ అందుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సిఎం రేవంత్ కూడా అభివృద్దిపై స్పష్టమైన విజన్‌తో ముందుకు సాగుతున్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉండగా చేపట్టిన అమరావతిలో అసలు నిర్మాణాలు జరగలేదని, డబ్బు వృధా చేశారని అన్న వాదనలను తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం ముమ్మరం చేసింది. అలాగే విశాఖకు రాజధాని తరలింపు ప్రక్రియను ముమ్మరం చేసింది. మూడు రాజధానులంటూ కనీసం ఒక్క రాజధానిని కూడా ప్రకటించలేక పోయారు. దీనికితోడు రైతులు ఆందోళనలు కొనసాగుతున్నా పట్టించుకోలేదు. భూములిచ్చిన రైతులు మోసపోయారు. ఆ భూముల్లో పేదలకు పట్టాలు ఇవ్వడంతో ఇప్పుడు రైతులు పరిస్థితి కక్కలేక మింగలేక అన్న చందంగా మారింది. తమ భూములను తమకిమ్మని అడిగే ధైర్యం కూడా లేకుండా పోయింది. నవ్యాంధ్ర మొదటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎన్నికైన తర్వాత రాజధాని అమరావతి నిర్మాణం కోసం రైతుల నుండి వేలఎకరాలు సమీకరించారు. నిర్మాణాలు చేపట్టినా, పూర్తి చేయడంలో తీవ్ర అలసత్వం చూపించారు. దీంతో ఎక్కడి వక్కడే ఆగిపోయాయి. ఈలోపు జగన్ ముఖ్యమంత్రి అయ్యారు. అమరావతిని పక్కన పడేశారు. కేవలం డైరెక్ట్ మనీ ట్రాన్స్‌ఫర్ అన్నదే అబివృద్ధి అన్నచందంగా సాగింది.

# నటుడు కమలహాసన్‌పై హైకోర్టు ఆగ్రహం




**● మీరేమైనా చరిత్రకారులు అనుకుంటున్నారా? ● ప్రజల మనోభావాలు దెబ్బతీసే హక్కు మీకెక్కడిది ● క్షమాపణలు చెప్పలేని వారు..చిత్రం ఆపొద్దని అగడమేంటి?**

**బెంగళూరు,జూన్3:** క్షమాపణలు చెబితే సమస్య సమసిపోయే దానికి ఎందుకీ పట్టుదల అంటూ నటుడు కమలహాసన్‌పై కర్నాటక హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షమాపణలు చెప్పనప్పుడు వ్యాఖ్యలు ఎందుకు చేయాలని కూడా ప్రశ్నించింది. ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి మీరేమైనా చరిత్రకారులా అని నిలదీసింది. 'థగ్ లైఫ్' విడుదలను నిషేధించాలని కోరుతూ కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కేఎఫ్‌సీసీ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, మంగళవారం దీన్ని విచారించిన హైకోర్టు కమల్ హాసన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎంత పెద్ద నటుడైనప్పటికీ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఆయనకు లేదని హెచ్చరించింది. ఈ అంశంపై తీవ్రంగా స్పందించింది. అతడి వ్యాఖ్యలకు ఆధారాలను అడిగింది. 'ఒక్క క్షమాపణ చెబితే అన్నీ పరిష్కారమయ్యేవని' వ్యాఖ్యానించింది. మీరు కమల్‌హాసన్ కావచ్చు లేదా మరెవరైనా కావచ్చు. ప్రజల మనోభావాలను దెబ్బతీయలేరు. ఒక ప్రజాప్రతినిధిగా అలాంటి ప్రకటన చేయకూడదు. మీ కామెంట్స్ వల్ల అశాంతి ఏర్పడింది. కన్నడ ప్రజలు మిమ్మల్ని క్షమాపణలు మాత్రమే అడిగారు. మీరు ఏ ప్రాతిపదికన ఆ ప్రకటన చేశారు? మీరు ఏమైనా చరిత్రకారులా? లేక భాషావేత్తనా? ఎందుకు అలాంటి వ్యాఖ్యలు చేశారని కమల్‌హాసన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. క్షమాపణ చెప్పే ఉద్దేశం లేకపోతే, కర్ణాటకలో సినిమా విడుదల ఎందుకని ప్రశ్నించింది. క్షమాపణ చెప్పని పక్షంలో కర్ణాటకలో సినిమాను ఎందుకు ప్రదర్శించాలనుకుంటున్నారు? వదిలేసేయండి. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ హద్దులు దాటి, ప్రజల మనోభావాలను దెబ్బతీయకూడదు కదా. మీరు క్షమాపణ చెబితే ఏ సమస్యా ఉండదు. మీ సినిమాను ప్రదర్శించటం ద్వారా కర్ణాటక నుంచి కూడా మీరు రూ.కోట్లలో ఆదాయాన్ని పొందవచ్చని కోర్టు పేర్కొంది. కమల్‌హాసన్ ఉద్దేశ పూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేయలేదని ఆయన తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకురాగా, 'పరిస్థితుల కారణంగా బాధితుడయ్యే వ్యక్తికీ, వాటిని సృష్టించే వ్యక్తికీ మధ్య చాలా తేడా ఉంది. ఇప్పటికే కమల్‌హాసన్ బాహాటంగా తన అభిప్రాయాన్ని ప్రకటించారు. దాన్ని మీరు ఇప్పుడు కప్పిపుచ్చలేరు. మిగిలింది క్షమాపణలు చెప్పడమే' అని కోర్టు వ్యాఖ్యానించగా, కమల్‌హాసన్ పరిస్థితిని చక్కబరిచేందుకే ప్రయత్నించినా, అది పక్కదారి పట్టిందని ఆయన తరఫు న్యాయవాది అన్నారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ 'కావచ్చు. కానీ, కారణం ఎవరు? మీరే పరిస్థితి చేయిదాటిపోయేలా చేశారు. ఇప్పుడు మీ సినిమాను రక్షించాలని కోరుతున్నారని కోర్టు వ్యాఖ్యానించింది. ఇటీ-వల జరిగిన 'థగ్ లైఫ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తమిళం నుంచి కన్నడ పుట్టిందంటూ కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి కారణమయ్యాయి.

# భారత్‌తో సంబంధాలు పునరుద్ధరించాలి



**● వేర్పాటువాదులకు మద్దతు ఇవ్వరాదు**

**● కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్**

**న్యూఢిల్లీ,జూన్3:** గతంలో ట్రుడో ప్రభుత్వ హయంలో భారత్‌తో సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో వాటిని చక్కదిద్దుకునే ప్రయత్నాలు కనిపిస్తున్నాయి. భారత్‌ను టార్గెట్ చేస్తున్న వేర్పాటువాద శక్తులతో సంబంధాలు తెంచుకోవాలని కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్ ఆ దేశంలోని రాజకీయ పార్టీలకు సూచించారు. భారత్‌ను విభజించాలని చూసే అరాచక శక్తులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని రాజకీయ పార్టీలకు సూచించారు. కెనడాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ.. ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకునే ఏ పార్టీ అయినా భారత్‌తో సమస్యలు సృష్టించిన వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోకపోతే న్యూదిల్లీతో.. కెనడా ఎప్పటికీ స్నేహపూర్వక మైన, బలమైన సంబంధాలను కొనసాగించలేదన్నారు. వేర్పాటువాదుల తో సంబంధాలు తెంచుకోవడానికి ఇప్పటివరకు వివిధ రాజకీయ పార్టీలు ఎందుకు ఆలస్యం చేశాయో తనకు తెలియదని హార్పర్ అన్నారు. తన పదవీకాలంలో ఇటువంటి విషయాలకు దూరంగా ఉన్నామని.. ప్రస్తుత రాజకీయ పార్టీలు కూడా అదే విధానాన్ని పాటిస్తాయని తాను భావిస్తున్నానని తెలిపారు. ఎన్నోఏళ్లుగా కెనడాకు మిత్ర దేశంగా ఉన్న భారత్‌తో తిరిగి బలమైన సంబంధాలు ఏర్పరుచుకోవాలంటే ఇప్పటివరకు కెనడాకు, భారత్‌కు ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని, జిహాదీలు, యాంటీ-సెమిట్‌లు, ఖలిస్థానీలు వంటి విభజన సమూహాలను ప్రోత్సహించడం ఆపాలన్నారు. ఇవి మాత్రమే ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు. కన్జర్వేటివ్ పార్టీ నాయకుడు హార్పర్ 2006 నుంచి 2015 వరకు కెనడా ప్రధానమంత్రిగా ఉన్నారు. 1985 జూన్ 23న ఖలిస్థానీ ఉగ్రవాదులు ఎయిర్ ఇండియా విమానం కనిష్కపై బాంబు దాడి చేసిన ఘటనపై ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటుచేశారు. రి-టైర్డ్ జస్టిస్ జాన్ మేజర్ నేతృత్వంలోని ఆ కమిషన్ జులై 16, 2010న తన నివేదికను సమర్పించింది. ఈ దాడికి దారితీసిన వైఫల్యాలకు తమ ప్రభుత్వం తరఫున అప్పట్లోనే భారత్‌కు క్షమాపణలు తెలిపారు. దశాబ్దాలతరబడి మిత్ర దేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య గత కొంతకాలంగా సంబంధాలు దెబ్బతిన్నాయి. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ ఆయన ఆరోపించడంతో.. భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. అనంతరం కెనడా ఎన్నికల్లో జోక్యం చేసుకోవడానికి భారత్ యత్నిస్తోందంటూ కెనడియన్ సెక్యూరిటీ- ఇంటెలిజెన్స్ సర్వీసు డిప్యూటీ డైరెక్టర్ సంచలన ప్రకటన చేశారు. దీంతో ఇరుదేశాల మధ్య దూరం మరింత పెరిగింది.

# భారతదేశ అధికారిక భాష ఏంటి..? డీఎంకే ఎంపీ కనిమొళి సమాధానమిదే..

**పాకిస్థాన్** చేపడుతున్న ఉగ్రవాదం గురించి ప్రపంచ దేశాలకు భారతీయ ఎంపీలు వివరిస్తున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ తర్వాత కొన్ని ఎంపీ బృందాలు విదేశాల్లో పర్యటిస్తున్నాయి. అయితే ప్రస్తుతం డీఎంకే ఎంపీ కనిమొళి నేతృత్వంలోని అఖిపలక్ష దౌత్య బృందం స్పెయిన్‌లో ఉన్నది. ఈ సందర్భంగా మాడ్రిడ్‌లో ప్రవాస భారతీయులతో జరిగిన సమావేశంలో ఎంపీ కనిమొళికి ఆసక్తికర ప్రశ్న ఎదురైంది.భారతదేశ జాతీయ భాష ఏంటి..? అని ఎంపీ కనిమొళిని ప్రశ్నించారు. దీనికి ఆమె స్పందిస్తూ భారతదేశ జాతీయ భాష 'భిన్నత్వంలో ఏకత్వం' అంటూ సమాధానమిచ్చారు. 'భారతదేశ జాతీయ భాష భిన్నత్వం, ఏకత్వం. ఇదే మా ప్రతినిధి బృందం ప్రపంచానికి ఇచ్చే సందేశం. నేడు ఇదే అత్యంత ముఖ్యమైన విషయం' అంటూ మాడ్రిడ్‌లోని భారతీయ సభ్యుడి ప్రశ్నకు సమాధానంగా



చెప్పుకొచ్చారు. జాతీయ విద్యా విధానం విషయంలో తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య ఇటీవల భాషా పరమైన విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ కనిమొళి సమాధానం ఆసక్తికరంగా మారింది.మరోవైపు మాడ్రిడ్‌లో మీడియాతో కనిమొళి మాట్లాడుతూ.. భారత్‌లో జరుగుతున్న ఉగ్రదాడులకు, మిగితా దేశాల్లో జరుగుతున్న దాడులకు తేడా ఉన్నట్లు ఆమె చెప్పారు. భారత్‌లో జరుగుతున్న ఉగ్రదాడులను ఓ దేశం స్పాన్సర్ చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఆ తేడాను ప్రపంచ దేశాలకు వివరిస్తున్నామని ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ చెప్పినట్లుగా ఉగ్రవాద స్పాన్సర్ దేశాల గురించి వివరిస్తున్నట్లు చెప్పారు. పరిస్థితిని అర్థం చేసుకున్న దేశాలు.. ఇండియాకు మద్దతు ఇస్తున్నాయని, ఎందుకంటే ఉగ్రవాదం హద్దులు దాటుతోందని ఆయా ఆదేశాలు అంగీకరిస్తున్నట్లు ఎంపీ కనిమొళి చెప్పారు.

# వివిధ డిగ్రీ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్ కు దరఖాస్తుల ఆహ్వానం

**ఉస్మానియా యూనివర్సిటీ** పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్ కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీబీఏ, బీఎస్ డబ్ల్యూ తదితర కోర్సుల నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని, ఫలితాలను తమ వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు .మెమోలను సంబంధిత కళాశాల నుంచి మూడు వారాల తర్వాత పొందవచ్చని పేర్కొన్నారు. ఈ ఫలితాల రివాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్ కు రూ.500 చొప్పున చెల్లించి ఈ నెల 9వ తేదీలోగా, రూ.200 అపరాధ రుసుముతో



11వ తేదీ వరకు టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జవాబు పత్రాల నకలు కావాల్సినవారు ఒక్కో పేపర్ కు రూ. 1000 చొప్పున చెల్లించి ఈ నెల 11వ తేదీ వరకు తమ కార్యాలయంలో చెల్లించాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ లోచూసుకోవాలనిసూచించారు.

# కుమార్తెపై అత్యాచారయత్నం.. భార్య దారుణ హత్య.. నిందితుడికి బెయిల్ నిరాకరించిన కోర్టు..!


**ఢిల్లీ** అతడు కామంతో కళ్లు మూసుకుపోయి మృగంలా ప్రవర్తించాడు. నిండా తొమ్మిదేళ్లు కూడా లేని కన్నబిడ్డనే చెరబట్టేందుకు ప్రయత్నించాడు. బిడ్డపట్ల భర్త ప్రవర్తనను చూసి హతాశురాలైన అతడి భార్య ఎదురుతిరిగింది. భర్తను నిలువరించింది. దాంతో ఆగ్రహం పట్టలేకపోయిన భర్త ఆమెను గొంతు నులిమి చంపేశాడు. దాదాపు ఏడాదిన్నర క్రితం జరిగిన ఈ ఘటనలో అరెస్టయిన నిందితుడు బెయిల్ కోసం పిటిషన్ వేయగా కోర్టు తిరస్కరించింది.వివరాల్లోకి వెళ్తే.. ఢిల్లీ కి చెందిన ఓ వ్యక్తి 2023 నవంబర్ 7, 8 తేదీల మధ్య రాత్రి మైనర్ అయిన తన 9 ఏళ్ల కుమార్తెపై అత్యాచారానికి ప్రయత్నించాడు. అది గమనించిన అతడి భార్య అడ్డుపడింది. గట్టిగా కేకలు వేసి




భర్తను నిలువరించింది. ఇది మనసులో పెట్టుకున్న నిందితుడు మరుసటి రోజు భార్యతో గొడవపడ్డాడు. ఆమెను గొంతు నులిమి చంపేశాడు.అప్పట్లో కుమార్తె ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. కోర్టులో హాజరుపర్చగా జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ప్రస్తుతం అతడు రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఈ క్రమంలో బెయిల్ కోసం ఢిల్లీ కోర్టులో పిటిషన్ వేశాడు. అతడి పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపిన న్యాయస్థానం బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు : అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**నల్లగొండ రూరల్, జూన్ 03 :** భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని, ఈ సదస్సుల్లో రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సూచించారు. రెవెన్యూ సదస్సులో భాగంగా నల్లగొండ మండలంలోని ముషంపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. మండలంలోని అప్పాజీపేట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో నల్లగొండ ఆర్డీఓ అశోక్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. భూ



సమస్యల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని అధికారులు రైతులకు హామీ ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో తాసిల్దార్ హరిబాబు, ఆర్ఐ గౌస్ అలీ, ఏఆర్ఐ,వీఆర్ఏలు,ఇతరసిబ్బందిపాల్గొన్నారు.

# ఎంజీయూ నేటి డిగ్రీ పరీక్షల్లో 14 మంది విద్యార్థులు డీబార్

**నల్లగొండ విద్యా విభాగం (రామగిరి), జూన్ 03 :** మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న డిగ్రీ పరీక్షల్లో భాగంగా మంగళవారం జరిగిన నాల్గొవ, ఐదవ సెమిస్టర్ పరీక్షల్లో 14 మంది విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతూ డీబార్ అయినట్లు ఎంజీయూ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ జి.ఉపేందర్ రెడ్డి తెలిపారు. నేడు ఉదయం జరిగిన నాలుగో సెమిస్టర్ పరీక్షలకు 2,004 మంది హాజరు కావాల్సి ఉండగా 1,791 మంది హాజరయ్యారు. 206 మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షల్లో ఏడుగురు డీబార్ కాగా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గురు, సూర్యాపేట ఆర్కే ఎల్కే డిగ్రీ కళాశాలలో ఒకరు, స్పందన డిగ్రీ కళాశాలలో ఒకరు, ఎస్‌వీ డిగ్రీ కళాశాలలో ఒకరు, మోత్కూర్ లోని శ్రీ సంతోష్ డిగ్రీ కళాశాలలో ఓ విద్యార్థి డీబార్ అయ్యారు.అదేవిధంగా




మధ్యాహ్నం జరిగిన ఐదవ సెమిస్టర్ పరీక్షలకు 1,833 మంది హాజరు కావాల్సి ఉండగా 1,555 మంది హాజరయ్యారు. 271 మంది గైర్హాజరు కాగా ఏడుగురు డీబార్ అయ్యారు. ఈ పరీక్షలో రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒకరు, నల్లగొండలోని నీలగిరి డిగ్రీ కళాశాలలో ఒకరు, సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో ఒకరు, డీవీఎం కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో ఒకరు, భువనగిరి స్టాండ్ ఫర్ ఉమెన్ డిగ్రీ కళాశాలలో ఇద్దరు, మిర్యాలగూడ విజేత డిగ్రీ కళాశాల ఒకరు డీబార్ అయ్యారు.

# రేవంత్‌రెడ్డి బతికేటోడిని బతకనిస్తలే.. ఫ్రీ బస్సుతో ఉపాధి పోయిందని ఆటో డ్రైవర్ ఆత్మహత్యయత్నం

**శివ్వంపేట, మే 3 :** అప్పులు పెరిగి మనోవేదనకు గురై ఆటో డ్రైవర్ సెల్ఫీ తీసుకుంటూ పురుగుల మందు తాగిన ఘటన శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్తే కొత్తపేట గ్రామానికి చెందిన కంచాన్‌పల్లి శేఖర్‌కు కుటుంబ అవసరాల కోసం చేసిన అప్పులు దాదాపు రూ.20 లక్షల వరకు ఉన్నాయి. దీంతో అప్పులు ఎక్కువయ్యాయని హైదరాబాద్‌కు గత మూడు సంవత్సరాల కిందట వలస వెళ్లి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.కొత్తపేట గ్రామం మీదుగా త్రిబుల్ ఆర్ రోడ్డు పోతుండటంతో ఆ రోడ్డులో 25గుంటల వరకు శేఖర్‌కు చెందిన భూమి పోతుంది. నష్టపరిహారం ఇస్తే తన అప్పులు తీర్చుకుందామనుకున్న శేఖర్ నష్టపరిహారం రాకపోవడంతో అప్పుల బాధ ఎక్కువైంది. తనకున్న మూడెకరాల సీలింగ్ భూమిని ఇతరులు కబ్జా చేశారు. మరోవైపు ఫ్రీ బస్సు వచ్చినప్పటి నుంచి ఆటోకిరాయిలు లేక కుటుంబాన్ని సైతం పోషించలేని పరిస్థితి దాపురించిందని తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. కొత్తపేటకు వచ్చిన శేఖర్ సెల్ఫీ వీడియో తీసి తన బాధలు వెల్లగక్కాడు.కేసీఆర్ సార్ ఉన్నప్పుడే చాలా బాగుండే%౫% రేవంత్‌రెడ్డి సార్ మంచిగ జేయట్లేదు., రేవంత్‌రెడ్డి ఫ్రీ బస్సు పెట్టడం వల్ల ఉన్న ఉపాధి కోల్పోయిన. నాలాంటి ఆటో డ్రైవర్లు ఎంతో మంది ఉపాదికోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశాడు. కేసీఆర్ సార్ మంచిగ చేసిండు.



రేవంత్‌రెడ్డి బతికేటోడిని బతకనిస్తలే అని ఆవేదన చెందాడు. మాలాంటోళ్లను ఆదుకోవడం కేసీఆర్ సార్‌తోనే ఐతది. రేవంత్‌రెడ్డి సార్‌తో కాదు అని పురుగుల మందు తాగి కుటుంబీకులకు వీడియో పంపాడు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబీకులు వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఉపాదికోల్పోయి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన శేఖర్‌ను మంగళవారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి చేరుకొని పరామర్శించారు. మంచి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి డాక్టర్లకు సూచించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అదేవిధంగా శేఖర్‌కు సంబంధించిన భూ సమస్యను పరిష్కరించాలని ఆర్‌డీఓ, తహశీల్దార్లను ఆదేశించారు. ట్రిపుల్‌ఆర్ నష్టపరిహారం త్వరగా అందించాలని అధికారులతో మాట్లాడారు.

# గుండెజబ్బుల ప్రమాదం పెంచుతున్న కరోనా..! చిన్నపాటి లక్షణాలు కూడా డేంజరేనంటున్న స్టడీస్..!

కరోనా మహమ్మారి 2019 సంవత్సరంలో చైనాలో వెలుగులోకి వచ్చింది. తక్కువ సమయంలోనే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. కొంతకాలంగా సైలెంట్ అయిన వైరస్.. ఇటీవల మళ్లీ విరుచుకుపడుతున్నది. మహమ్మారి వెలుగులోకి వచ్చినప్పటి నుంచి పలు అధ్యయనాలు కరోనా వైరస్ శ్వాసకోశ వ్యాధులకు కారణమైనప్పటికీ.. శరీరంలోని అనేక భాగాలపై దుష్ప్రభావం కలిగిస్తుందని తెలిపాయి. కరోనావైరస్ శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో అర్థం చేసుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు అనేక పరిశోధనలు నిర్వహించారు. ఇటీవలి ఓ అధ్యయనంలో కొవిడ్‌తో గుండె సంబంధిత సమస్యలతో మరణాలు వేగంగా పెరిగినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. కొవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు, కార్డియాకరెస్ట్ కేసులు పెరిగాయని పలు నివేదికలు పేర్కొన్నాయి.వైరస్ వెలుగులోకి వచ్చాక గుండె సంబంధిత మరణాలు పెరిగినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మసాచుసెట్స్‌లో మరణించిన దాదాపు 1.28లక్షల మంది మరణ ధ్రువీకరణపత్రాల డేటాను పరిశోధకుల బృందం విశ్లేషించి హెచ్చరికలు జారీ చేశారు. మహమ్మారి నుంచి 2020 నుంచి 2023 మధ్య గుండె సంబంధిత మరణాల రేటు గణనీయంగా ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగంలో ప్రొఫెసర్, రీసెర్చ్ డైరెక్టర్ జాసన్ హెచ్ వాస్ఫీ మాట్లాడుతూ కరోనా ఇన్ఫెక్షన్ గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేసిందని గత అధ్యయనాలు స్పష్టం చేశాయన్నారు. వైరస్ ప్రారంభం నుంచి గుండెపోటు, కార్డియాకరెస్ట్‌తో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు గుర్తించామన్నారు. మయోకార్డియల్ ఇన్ఫార్‌క్షన్‌తో ఆసుపత్రిలో చేరే వారి సంఖ్య 20-34శాతం తగ్గిందని ఆసుపత్రి డేటా చూపిస్తుందని, అయితే గుండెపోటు మరణాలు పెరిగాయని.. మహమ్మారి సమయంలో ఇతర



ఆరోగ్య సేవల్లో లోపాన్ని హైలెట్ చేస్తుందని అధ్యయనాలు పేర్కొన్నాయి.అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ఓ నివేదిక కోవిడ్-19 బాధిత వ్యక్తులు భవిష్యత్‌లో మూడేళ్ల తర్వాత ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా గుండెపోటు, స్ట్రోక్, అకాల మరణాలు సంభవించే ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉంటుందని తెలిపింది. లాస్ ఏంజిల్స్‌లోని సదరన్ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో పబ్లిక్ హెల్త్ సైన్సెస్ ప్రొఫెసర్ డాక్టర్ హూమన్ అల్లే మాట్లాడుతూ.. పాజిటివ్ పరీక్షించినప్పటికీ తీవ్రమైన లక్షణాలు కనిపించని వారికి కూడా హృదయ సంబంధ సమస్యల ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. కరోనావైరస్ కొంతమంది వ్యక్తులకు దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తున్నట్లు కనిపిస్తోందని పరిశోధకులు పేర్కొన్నారు.కరోనా ఇన్ఫెక్షన్ మన శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనే విషయంపై అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న శాస్త్రవేత్తల బృందం ఇటీవల అధ్యయనంలో ఓ షాకింగ్ విషయాన్ని వెల్లడించింది. గర్భదారణకు ముందు, గర్భదారణ సమయంలో కొవిడ్ ఇన్ఫెక్షన్ సంభవిస్తే.. గర్భం దాల్చిన 20వ వారానికి ముందు గర్భస్రావం అయ్యే ప్రమాదం రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని అధ్యయనంలో తేలింది. గర్భధారణ సమయంలో కరోనా ఇన్ఫెక్షన్ గర్భస్రావం అయ్యే ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయని అమెరికాలోని హ్యూస్టన్‌కు చెందిన ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ మైకేలా సాండోవల్ చెప్పారు. ఈ క్రమంలో మహిళలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.


# నకిలీ డిగ్రీ పట్టాతో అమెరికాకు.. వెనక్కి పంపించేయడంతో ఫేక్ సర్టిఫికెట్ల ముఠా గుట్టు రట్టు




**శంషాబాద్ రూరల్, జూన్ 3 :** లక్షలు తీసుకుని నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు అమ్ముతున్న ముఠా గుట్టు రట్టయ్యింది. ఫేక్ సర్టిఫికెట్‌తో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఓ వ్యక్తి.. దొరికిపోయి ఇండియాకు తిరిగి రావడంతో ఈ ముఠా పట్టుబడింది. హైదరాబాద్‌లో దొరికిన ముఠాకు సంబంధించిన వివరాలను శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్‌గౌడ్ మీడియాకు వివరించారు.నల్గొండ జిల్లాకు చెందిన గోపాల్ రెడ్డి డిగ్రీ సర్టిఫికెట్ కావాలని 2021 ఆగస్టులో హస్తినాపురానికి చెందిన అశోక్ అనే వ్యక్తిని ఆశ్రయించారు. అశోక్ రూ.80 వేలు తీసుకుని తమిళనాడులోని మధురై కామరాజ యూనివర్సిటీలో 2015-18 మధ్యలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ పూర్తి చేసినట్లు నకిలీ సర్టిఫికెట్ అందించాడు. ఇందుకోసం కేరళ రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి సహకారంతో అశోక్ ఈ సర్టిఫికెట్ తీసుకొచ్చాడు. కాగా, నకిలీ సర్టిఫికెట్‌తో అమెరికాలోని వెబ్‌స్టార్ యూనివర్సిటీలో గోపాల్ రెడ్డి అడ్మిషన్ తీసుకున్నాడు. ఈ క్రమంలో 2023 సెప్టెంబర్‌లో గోపాల్‌రెడ్డి అమెరికా వెళ్లాడు. 15 నెలల విద్యాభ్యాసం తర్వాత గోపాల్ రెడ్డి సెలవులపై ఇండియాకు వచ్చాడు. కొద్దిరోజుల తర్వాత తిరిగి అమెరికాకు వెళ్లగా.. అక్కడ ఎయిర్‌పోర్టు నుంచే అధికారులు తిరిగి పంపించేశారు. దీంతో శంషాబాద్ విమానశ్రయానికి చేరుకున్న గోపాల్‌రెడ్డిపై అనుమానం వచ్చిన ఆర్‌జీఐఏ ఇమ్మిగ్రేషన్ అధికారులు అతని సర్టిఫికెట్లు పరిశీలించగా నకిలీవని తేలింది. దీంతో గోపాల్ రెడ్డిని శంషాబాద్ ఆర్‌జీఐఏ అవుట్‌పోస్టు పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# లండన్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు బర్త్ డే వేడుకలు

ఎన్నారై బీఆర్‌ఎస్ యూకే ఆధ్వర్యంలో లండన్‌లోని టవర్ బ్రిడ్జి దగ్గర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్నారై బీఆర్‌ఎస్ యూకే మెంబర్‌షిప్ కో ఆర్డినేటర్ అంజన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ముందుగా కేక్ కట్ చేసి హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నారై బీఆర్‌ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. హరీశ్‌రావు ప్రజాసేవలో పరిపూర్ణుడని, ప్రజల మనసు గెలిచిన నాయకుడని కొనియాడారు. తరుణ్ లూనావత్ మాట్లాడుతూ.. హరీశ్‌రావు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత అని, వారు ఆరోగ్యంగా శతవసంతాలు జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై బీఆర్‌ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి, మెంబర్‌షిప్ కో ఆర్డినేటర్ అంజన్ రావు, ఈవెంట్స్ ఇంచార్జ్ తరుణ్ నాయక్, దిలీప్, అనిల్ యాదవ్, సాయి చరణ్ రావు, రమేష్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 18 ఏళ్ల కల నిజమైంది!

## రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ 2025 విజేత: కన్నీటితో కూడిన అపూర్వ విజయం!

**అహ్మదాబాద్, జూన్ 3, 2025:** భారతీయ క్రికెట్ అభిమానుల గుండెల్లో నిండుగా నిలిచిన కల "ఈ సారి కప్ మాదే!" అనే నినాదం 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత నిజమైంది. ఈ గెలుపుతో ఓ జట్టు కాదు%ో% ఓ తరం ఆనందంతో ఉప్పొంగిపోయింది.అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో మంగళవారం రాత్రి జరిగిన ఐపీఎల్ 2025 ఫైనల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సంచలన విజయం సాధించి, ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించి, ఎట్టకేలకు తమ చిరకాల కలను నిజం చేసుకుని చరిత్ర సృష్టించింది.

ఉత్కంఠగా సాగిన ఈ తుది పోరులో పంజాబ్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడించి, అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఈ విజయం కేవలం ఒక ట్రోఫీ కాదు, అంకితభావం, పట్టుదల, నమ్మకం, మరియు ఎన్నటికీ వదులుకోని స్ఫూర్తికి నిదర్శనం.

**18 ఏళ్ల స్వప్నం.. నెరవేరిన వేళ!**

"ఈ సాలా కప్ నమ్దే" (ఈసారి కప్ మనదే) – ఈ నినాదం గత 18 సీజన్‌లుగా అభిమానుల గుండెల్లో ప్రతిధ్వనిస్తూ వచ్చింది. ప్రతీసారీ ఆశలు చిగురించడం, ఆ తర్వాత నిరాశగా ముగియడం వారికి అలవాటుగా మారింది. మూడుసార్లు ఫైనల్స్‌కు చేరినా, కప్ గెలవలేకపోయింది. కానీ, ఈసారి కథ వేరు. కెప్టెన్ రజత్ పాటిదార్ నేతృత్వంలో, విరాట్ కోహ్లీ అండదండలతో, జట్టు సమిష్టిగా రాణించి అద్భుత విజయం సాధించింది. ఈ విజయం కేవలం జట్టుదే కాదు, దశాబ్ద కాలంగా తమ కల కోసం ఎదురుచూస్తున్న కోట్లాది మంది అభిమానులది. ముఖ్యంగా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో 18 ఏళ్లుగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్న విరాట్ కోహ్లీకి ఈ విజయం మరింత ప్రత్యేకం. మ్యాచ్ గెలిచిన అనంతరం విరాట్ కోహ్లీ భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకోవడం చూసి యావత్ క్రికెట్ ప్రపంచం సైతం






చలించిపోయింది.

**మ్యాచ్ ఎలా సాగింది?**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ 35 బంతుల్లో 43 పరుగులు చేసి జట్టుకు పటిష్టమైన పునాది వేశాడు. కెప్టెన్ రజత్ పాటిదార్ (26), మయాంక్ అగర్వాల్ (24), జితేశ్ శర్మ (24), లియామ్ లివింగ్‌స్టన్ (25) విలువైన పరుగులు జోడించారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, కైల్ జామిసన్ చెరో 3 వికెట్లు పడగొట్టి %=జదీ%ని 200 లోపు కట్టడి చేశారు.191 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ నిలకడగా వికెట్లు కోల్పోయింది. ఓపెనర్లు ప్రియాంష్ ఆర్య (24), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (26) శుభారంభం ఇచ్చినా, తర్వాత వచ్చిన బ్యాటర్లు తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరారు. అయితే, శశాంక్ సింగ్ (61 పరుగులు, 30 బంతుల్లో) అసాధారణ పోరాట పటిమను ప్రదర్శించాడు. మూడు సిక్సర్లు, ఆరు ఫోర్లతో విధ్వంసం సృష్టించి జట్టును గెలిపించేందుకు చివరి వరకు ప్రయత్నించాడు. కానీ, బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి, పంజాబ్ కింగ్స్‌ను 184 పరుగులకే కట్టడి చేశారు. బౌలర్లలో కృనాల్ పాండ్యా 2 వికెట్లు, భువనేశ్వర్ కుమార్ 2 వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. కృనాల్ పాండ్యా తన నాలుగు ఓవర్లలో కేవలం 17 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు కీలక వికెట్లు తీసి, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు.

**చరిత్రలో నిలిచిపోయే విజయానికి కారణాలు:**

సమిష్టి ప్రదర్శన: ఈ సీజన్‌లో కేవలం కొందరి ఆటగాళ్లపై ఆధారపడలేదు. ప్రతీ మ్యాచ్‌లోనూ ఒక్కొక్కరు రాణించారు. బ్యాటింగ్‌లో విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో నిలిచినా, మిగతా బ్యాటర్లు కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. బౌలింగ్‌లో జోష్ హేజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్, కృనాల్ పాండ్యా, యష్ దయాల్ అద్భుతంగా రాణించారు.

కొత్త కెప్టెన్సీ: రజత్ పాటిదార్ సారథ్యం జట్టుకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. క్లిష్ట పరిస్థితుల్లోనూ జట్టును సమర్థవంతంగా నడిపించి విజయం సాధించాడు.

కోహ్లీ అంకితభావం: తన చిరకాల కల కోసం విరాట్ కోహ్లీ కనబరిచిన అంకితభావం అపారమైనది. బ్యాటింగ్‌లో రాణించడమే కాకుండా, మైదానంలో తన ఎనర్జీతో జట్టును ముందుండి నడిపించాడు.

అభిమానుల మద్దతు: "ఫ్యాన్స్ ఆర్సీబీకి ఆత్మ" అనడంలో అతిశయోక్తి లేదు. ఎన్ని ఓటములు ఎదురైనా, ట్రోఫీ గెలవకపోయినా, వారి మద్దతు ఏ మాత్రం తగ్గలేదు. "ఈ సాలా కప్ నమ్దే" నినాదాన్ని బలంగా విశ్వసించారు. వారి ఆకాంక్షే ఈ విజయాన్ని సాధించేలా చేసింది.

# అయ్యర్‌కు ఫ్యాన్స్ ఫన్నీ రిక్వెస్ట్



పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఈ సీజన్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. కెప్టెన్సీతోపాటు బ్యాటింగ్?లోనూ నిలకడగా ఆడుతూ, పంజాబ్ ఫైనల?కు చేరడంలో కీలక పాత్ర పోషించాడు. దాదాపు 11ఏళ్ల తర్వాత పంజాబ్ టైటిల్ ఫైట్?కు క్వాలిఫై అయ్యింది. దీంతో అయ్యర్?ను పంజాబ్ ఫ్యాన్స్? ముద్దుగా 'సర్పంచ్ సాబ్' అంటూ పిలుచుకుంటున్నారు. ఈ క్రమంలో ఫ్రాంచైజీ ఓనర్ ప్రీతి జింటా కెప్టెన్ అయ్యర్?తో సరదాగా ముచ్చటించారు. తనకు 'సర్పంచ్ సాబ్' అనే ట్యాగ్ ఎలా అనిపిస్తోందని అడిగారు. దీనికి అయ్యర్ ఏమన్నాడంటే'ఈ ట్యాగ్ ఎలా వచ్చిందో నాకు అస్సలు ఐడియా లేదు. నేను పంజాబ్‌కు ఎంపికైనప్పుడు మేనేజ్‌మెంట్ 'సర్పంచ్ సాబ్' అంటూ సోషల్ మీడియా పోస్ట్ చేసింది. బహుశా అలానే ఈ ట్యాగ్ వచ్చిందనుకుంటా. ఇప్పుడు పంజాబ్?లో ఎక్కడికి వెళ్లినా అభిమానులు నన్ను 'సర్పంచ్ సాబ్, ఓ ఫొటో తీసుకోవచ్చా' అంటూ అడుగుతున్నారు. రీసెంట్?గా ప్రాక్టీస్ సెషన్ ముగించుకొని కారులో హోటల్?కు వెళ్తున్నాం. దారిలో సిగ్నల్ పడడంతో వెయిట్ చేస్తున్నాం. అప్పుడే ఓ కారు వచ్చి మా పక్కన అందులో ఉన్న యువకులు నన్ను చూశారు. వెంటనే 'సర్పంచ్ సాబ్ ఈ ఏడాది గెలిపించు. ఇక్కడ ఒక రోడ్డుకు నీ పేరు పెట్టేస్తాం' అని అన్నారు' అని శ్రేయస్ రిప్లై ఇచ్చాడు. కాగా, గతేడాది జరిగిన వేలంలో అయ్యర్?ను పంజాబ్ ఫ్రాంచైజీ రూ.26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. ఇక సీజన్? ప్రారంభానికి ముందే అయ్యర్?ను కెప్టెన్?గా నియమిస్తున్నట్లు ప్రకటించింది. అలా పంజాబ్?లోకి వచ్చిన ఆయ్యర్ సీజన్ ప్రారంభం నుంచే అదరగొడుతున్నాడు. ఇప్పటివరకు 16 మ్యాచ్?ల్లో 54 సగటుతో 603 పరుగులు చేశాడు. ఇందులో ఆరు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.గత పంజాబ్ కింగ్స్? 17ఏళ్లుగా పంజాబ్ ఒక్కసారి కూడా ఛాంపియన్?గా నిలవలేదు. ఈసారి టైటిల్?కు ఒక్క అడుగు దూరంలో ఉంది. మంగళవారం అహ్మదాబాద్ వేదికగా ఆర్సీబీని ఫైనల్?లో ఢీ కొట్టనుంది. ఈ మ్యాచ్?లో నెగ్గితే పంజాబ్?కు తొలి ఐపీఎల్ టైటిల్ సాధించిన కెప్టెన్?గా అయ్యర్ రికార్డ్ సృష్టిస్తాడు.



# టైటిల్ పోరుకు బెంగళూరు స్టార్ ప్లేయర్ దూరం!

2025 ఐపీఎల్ ఫైనల్‌కు సర్వం సిద్ధమైంది. టైటిల్ పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు- పంజాబ్ కింగ్స్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఈ రెండు జట్లు ఇప్పటివరకు కప్పు నెగ్గకపోవడం వల్ల ఈసారి కొత్త ఛాంపియన్?ను చూడనున్నాం. 17ఏళ్ల ట్రోఫీ నిరీక్షణకు ఫుల్? స్టాప్ పెట్టాలని రెండు జట్ల అభిమానులు కోరుకుంటున్నారు. అయితే ఫైనల్?కు ముందు ఆర్సీబీకి పెద్ద షాక్ తగిలే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆ జట్టు స్టార్ ప్లేయర్ ఈ మ్యాచ్?కు అందుబాటులో ఉండడం లేదంటూ ప్రచారం సాగుతోంది.ఆర్సీబీ లీగ్ స్టేజ్ నుంచే నిలడగా ఆడుతూ ఫైనల్?కు దూసుకొచ్చింది. ఈ విజయాల్లో ముఖ్యంగా టాపార్డర్ కీలకంగా వ్యవహరించింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్- విరాట్ కోహ్లీ జట్టుకు అదిరే ఆరంభాలు అందించారు. బ్యాటింగ్?లో ఈ జోడీపైనే ఆర్సీబీ ఎక్కువగా ఆధారపడింది. అయితే ఫైనల్? మ్యాచ్?కు సాల్ట్ దూరం కానున్నాడని తెలుస్తోంది. వ్యక్తిగత కారణాల వల్ల సాల్ట్ ఐపీఎల్? నుంచి వైదొలిగినట్లు సమాచారం. దీంతో ఆర్సీబీ ఫ్యాన్స్ ఆందోళనలో ఉన్నారు. ఈ ఒక్క మ్యాచ్?లో సాల్ట్ ఉంటే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. అయితే సాల్ట్ అసలు అహ్మదాబాద్?లోనే లేదని తెలిసింది. అతడు క్వాలిఫయర్ మ్యాచ్ తర్వాత ఇక్కడకు రాకుండా, నేరుగా ఇంగ్లాండ్ వెళ్లినట్లు సమాచారం. ఇక ఆర్సీబీ ప్రాక్టీస్ సెషన్?లో కూడా సాల్ట్ ఎక్కడా కనిపించకపోవడంతో ఈ ప్రచారానికి మరింత బలం చేకూరింది. అదే సమయంలో రిప్లేస్?మెంట్ ప్లేయర్ టిమ్ సైఫర్ట్ ?ప్రాక్టీస్ సెషన్?లో పాల్గొన్నాడు. దీంతో ఈ వార్తలు నిజమో కావొచ్చని అనుకుంటున్నారు. సాల్ట్ స్థానంలో సైఫర్ట్? ఓపెనింగ్ చేస్తాడని అంటున్నారు. అయితే దీనిపై మేనేజ్?మెంట్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఏదైమైనా సాల్ట్ లేకపోతే ఆర్సీబీ బ్యాటింగ్?పై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. కాగా, ఈ సీజన్?లో సాల్ట్ మంచి ప్రదర్శన ఇచ్చాడు. దూకుడైన బ్యాటింగ్ విధానంతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. 12 మ్యాచ్?ల్లో 175.90 స్ట్రైక్ రేట్?తో 387 పరుగులు చేశాడు. క్వాలిఫయర్- 1లోనూ అదిరే హాఫ్ సెంచరీతో రాణించాడు. మొత్తం నాలుగు అర్ధ శతకాలు నమోదు చేశాడు.

# పాకిస్తాన్ జట్టు భారత్‌కు వస్తుందా లేదా?



మహిళల వన్డే ప్రపంచకప్ 2025కు సంబంధించిన తేదీలు, వేదికలను ఐసీసీ (అంతర్జాతీయ క్రికెట్ మండలి) తాజాగా ప్రకటించింది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ భారత్‌తో పాటు శ్రీలంకలో జరగనుంది. అయితే, రాజకీయ కారణాల వల్ల భారత్-పాకిస్తాన్ మధ్య ఉన్న ఉద్రిక్తతల నేపథ్యంలో, పాకిస్తాన్ జట్టు భారత్‌కు వస్తుందా లేదా అనే ప్రశ్న తలెత్తింది. దీనిపై ఐసీసీ ఒక కీలక నిర్ణయం తీసుకోనుంది.ఇది అత్యంత ఆసక్తికరమైన, వివాదాస్పద అంశం. భారత్-పాకిస్తాన్ మధ్య ఉన్న రాజకీయ ఉద్రిక్తతల కారణంగా, గతంలో ఛాంపియన్స్ ట్రోఫీ వంటి టోర్నమెంట్‌లలో కూడా ఇరు జట్ల మ్యాచ్‌లను తటస్థ వేదికలపై నిర్వహించారు. అదే విధంగా, మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో కూడా పాకిస్తాన్ జట్టుకు ఇదే వర్తిస్తుంది.పాకిస్తాన్ మ్యాచ్‌లు కొలంబోలో: ఐసీసీ, ఇరు దేశాల క్రికెట్ బోర్డుల (బీసీసీఐ, పీసీబీ) మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం, పాకిస్తాన్ జట్టు ఆడాల్సిన అన్ని లీగ్ మ్యాచ్‌లు శ్రీలంకలోని కొలంబో వేదికగా జరుగుతాయి. అంటే, పాకిస్తాన్ జట్టు భారత్‌కు పర్యటించదు.నాకౌట్ మ్యాచ్‌ల పరిస్థితి: ఒకవేళ పాకిస్తాన్ జట్టు సెమీ-ఫైనల్స్ లేదా ఫైనల్‌కు అర్హత సాధిస్తే, ఆ మ్యాచ్‌లు కూడా కొలంబోలోనే జరుగుతాయి. మిగిలిన సెమీ-ఫైనల్ బెంగళూరులో, ఫైనల్ కూడా బెంగళూరులో జరుగుతుంది.హైబ్రిడ్ మోడల్: ఈ విధానాన్ని "హైబ్రిడ్ మోడల్" గా పిలుస్తారు. ఇది 2024-2027 కాలంలో ఇరు దేశాలు ఆతిథ్యం ఇచ్చే ఐసీసీ ఈవెంట్‌లలో భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌లకు వర్తిస్తుంది. గతంలో పురుషుల ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత జట్టు తమ మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడినట్లుగానే, ఇప్పుడు పాకిస్తాన్ మహిళల జట్టు శ్రీలంకలో ఆడుతుంది.ముఖ్య మ్యాచ్‌లు..టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్: సెప్టెంబర్ 30న భారత్ ఆడనున్న తొలి మ్యాచ్ బెంగళూరులో జరుగుతుంది.సెమీ-ఫైనల్స్: మొదటి సెమీ-ఫైనల్ అక్టోబర్ 29న గువాహటి లేదా కొలంబోలో (పాకిస్తాన్ అర్హతపై ఆధారపడి) జరుగుతుంది. రెండో సెమీ-ఫైనల్ అక్టోబర్ 30న బెంగళూరులో జరుగుతుంది.ఫైనల్: నవంబర్ 2న ఫైనల్ బెంగళూరు లేదా కొలంబోలో (పాకిస్తాన్ అర్హతపై ఆధారపడి) జరుగుతుంది.మహిళల క్రికెట్‌కు ఊపునిచ్చే ఈ ప్రపంచకప్‌లో, ఇరు దేశాల మధ్య రాజకీయ ఉద్రిక్తతలు ఆటపై ప్రభావం చూపకుండా ఉండేందుకు ఐసీసీ తీసుకున్న ఈ నిర్ణయం ఒక పరిష్కారంగా కనిపిస్తోంది.

# విరాట్ కోహ్లీ 18 ఏళ్ల నిరీక్షణ ఫలిస్తుందా?



ఐపీఎల్ 2025 ఫైనల్ ఆర్సీబీ వర్సెస్ పంజాబ్ కింగ్స్ అహ్మదాబాద్ మోదీ స్టేడియంలో జరగనుంది. క్వాలిఫయర్ 1లో పంజాబ్‌పై విజయంతో ఆర్సీబీ, క్వాలిఫయర్ 2లో ముంబైపై విజయంతో పంజాబ్ ఫైనల్‌కు చేరుకున్నాయి. రెండు జట్లకు ఇదే తొలి టైటిల్ కానుంది. అందుకే సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. అయితే ఆర్సీబీ బ్యాటర్ విరాట్ కోహ్లీకు మాత్రం 18 ఏళ్లుగా తీరని కోరిక ఇది. పంజాబ్ కింగ్స్ లెవెన్ వర్సెస్ ఆర్సీబీ రెండు జట్లకు ఇదే తొలి టైటిల్ అవుతుంది. అయినా సరే ఆర్సీబీపైనే అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. కారణం ఆ జట్టు మాజీ సారధి, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి. ఆర్సీబీ కప్ గెలిచిందంటే విరాట్ కోహ్లీ విజయం సాధించినట్టే. 18 ఏళ్ల కోహ్లి నిరీక్షణకు తెరపడనుంది. 18 ఏళ్ల కోరిక నెరవేరనుంది. ఐపీఎల్ ఫైనల్స్‌కు చేరడం ఆర్సీబీకు ఇది నాలుగోసారి. ఇంతకుముందు 2009, 2011, 2016లో ఫైనల్‌కు చేరినా టైటిల్ చేజిక్కించుకోలేక రన్నరప్‌గా మిగిలిపోయింది. ఈ సీజన్‌లో విరాట్ కోహ్లి ఫామ్ కూడా బాగుంది. 14 మ్యాచ్‌లలో 614 పరుగులు చేశాడు. గత సీజన్‌లో కూడా ఆర్సీబీ తరపున అత్యధిక పరుగులు చేసింది కోహ్లీనే. 2009లో ఆర్సీబీ మొదటి సారి ఫైనల్ ఆడినప్పుడు కోహ్లి 7 పరుగులు మాత్రమే చేసి అవుట్ అయ్యాడు. 2011లో ఫైనల్ ఆడినప్పుడు 32 బంతుల్లో 35 పరుగులు చేశాడు. ఇక 2016లో 35 బంతుల్లో 54 పరుగులు చేశాడు. ఆర్సీబీ కప్ సాధించడం అనేది ఆ జట్టుకే కాదు విరాట్ కోహ్లీకు 18 ఏళ్ల సుదీర్ఘ కల. అందుకే ఈసారి కోహ్లీ భారీ ఇన్నింగ్స్ ఆడవచ్చని తెలుస్తోంది. కోహ్లీ ఆడితే మ్యాచ్ వన్ సైడ్ అవుతుందనేది కూడా అందరికీ తెలుసు. అందుకే అందరూ కోహ్లీపై ఆశలు పెట్టుకున్నారు. 18వ నెంబర్ జెర్సీతో 18 ఏళ్లుగా కప్ కోసం కోహ్లీ నిరీక్షణ ఫలిస్తుందా లేదా అనేది ఆసక్తి రేపుతోంది. ఐపీఎల్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఒకే జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. జట్టుని ఒక్కసారైనా ఛాంపియన్‌గా నిలపాలని పోరాటం చేస్తున్నాడు. ఐపీఎల్ కెరీర్‌లో 266 మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ 8,618 పరుగులు చేశాడు.

# ఇప్పుడు నా దగ్గర బ్యాట్లు లేవు

2025 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ జర్నీ ముగిసింది. లీగ్ స్టేజ్?లో గొప్పగా పుంజుకొని ప్లేఆఫ్స్?కు వచ్చినా, క్వాలిఫయర్- 2లో నిష్క్రమించింది. దీంతో ఆటగాళ్లంతా తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ నేపథ్యంలో ముంబయి డ్రెస్సింగ్ రూమ్?లో జరిగిన ఓ సరదా సన్నివేశాన్ని ముంబయి ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇందులో సీనియర్ ప్లేయర్ రోహిత్ శర్మ మాటలు వైరల్ అవుతున్నాయి. తిరిగి వెళ్లిపోతున్న క్రమంలో ఆటగాళ్లంతా తమతమ జెర్సీలపై ఆటోగ్రాఫ్?లు చేసుకుంటున్నారు. యంగ్ ప్లేయర్లు తమతమ బ్యాట్, జెర్సీలపై ప్రత్యేకంగా రోహిత్ సిగ్నేచర్ చేసి ఇచ్చాడు. ఈ క్రమంలో యువ ఆటగాళ్లు రోహిత్‌ను తన బ్యాట్ గిఫ్ట్‌గా ఇవ్వాల్సిందిగా కోరారు. తన వద్ద ఉన్న ఆరు బ్యాట్లు అప్పటికే ఇచ్చేశానని రోహిత్ ఫన్నీగా చెప్పాడు. 'ఇప్పుడు నా దగ్గర బ్యాట్లు లేవు. ఇప్పటికే మనోళ్లు ఆరు బ్యాట్లు తీసుకున్నారు' అని అన్నాడు. అలాగే తన బ్యాగ్ మొత్తం ఖాళీ అయ్యిందంటూ కెమెరాకు చూపించాడు. దీంతో రోహిత్ ఫన్నీ అంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు.కాగా, ముంబయి క్వాలిఫయర్?- 2 లో పంజాబ్‌తో ఓడిపోయింది. 5 సార్లు ఛాంపియన్?గా నిలిచిన టీమ్ ఫైనల్‌కు చేరుకుంటుందని ఫ్యాన్స్ ఆశించారు. జూన్ 1న అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో పంజాబ్ 5 వికెట్ల తేడాతో గెలిచింది.

TO-DAY TELANGANA




# ప్రభాస్ అభిమానులకు ఇక పండగే

**• 16న రాజాసాబ్ టీజర్ విడుదల**

ప్రభాస్ అభిమానులకు ఇక పండగే. త్వరలోనే శుభవార్త అంటూ వార్తలు వస్తున్నాయి. కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' భారీ అంచనాల మధ్య రానున్నది. ఈ మూవీ అప్‌డేట్ గురించి అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా నిర్మాణ సంస్థ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా టీజర్ జూన్ 16న రానున్నట్లు తెలిపింది. అలాగే డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఓ పోస్టర్‌ను పంచుకుంది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీడియోలు, పోస్టర్‌లు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ దర్శకుడు మారుతీ పోస్ట్ పెట్టారు. 'మీ అందరకీ ప్రామిస్ చేసినట్లే మీరు కోరుకున్నట్లు- ప్రభాస్‌ను బిగ్‌స్క్రీన్‌పై చూస్తారు. ఆరోజు అభిమానులకు పండగే. మీలో జోష్ నింపేందుకు మరిన్ని అప్‌డేట్స్ రానున్నాయి' అని క్యాప్షన్ పెట్టారు. మారుతి - ప్రభాస్ కాంబోలో వస్తోన్న తొలి చిత్రమిది. తమన్ ఇప్పటికే ఈ సినిమాలో నాలుగు పాటలు పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. వైవిధ్యమైన థీమ్స్‌తో వీటిని డిజైన్ చేసినట్లు- వెల్లడించారు.

# కన్నప్ప ట్రైలర్ లాంచ్‌కు ప్రభాస్




విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప కోసం బాగానే కష్టపడుతున్నారు. వరుసగా ప్రమోషన్లు చేస్తున్నాడు. అయితే ఈ మూవీలో నటించిన బిగ్ స్టార్లు మాత్రం ఇప్పటి వరకు ప్రమోషన్లకు రాలేదు. కనీసం ఒక ప్రెస్ మీట్ కూడా వీరంతా కలిసి పెట్టలేదు. ప్రభాస్, అక్షయ్, మోహన్ లాల్, కాజల్ లలో ఒక్కరు వచ్చినా మూవీ బజ్ అమాంతం పెరుగుతుంది. అందులోనూ ప్రభాస్ రాక కోసం అంతా ఎదురు చూస్తున్నారు. చూస్తుంటే ఫ్యాన్స్ ముందుకు అతి త్వరలోనే ప్రభాస్ రాబోతున్నట్టు తెలుస్తోంది. ఈ వారం చివరలో కన్నప్ప ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. ఇండోర్ లో భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ వేడుకకు ప్రభాస్ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే తెలుగులో ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా నిర్వహిస్తున్నారు. జూన్ 17న భారీ ఎత్తున ఈవెంట్ చేస్తున్నారంట. ఒకవేళ ట్రైలర్ లాంచ్ కు రాకపోయినా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు కచ్చితంగా వస్తున్నాడంట ప్రభాస్. దీని కోసం భారీ ఎత్తున ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. ప్రభాస్ వచ్చిన తర్వాత మూవీపై బజ్ మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయంటున్నారు. అటు అక్షయ్ కుమార్ త్వరలోనే మీడియాతో మీట్ నిర్వహించబోతున్నాడు. అలాగే మోహన్ బాబు, మోహన్ లాల్ కలిసి కొచ్చిలో ప్రెస్ మీట్ నిర్వహిస్తున్నారు. కాజల్ కూడా జాయిన్ అయ్యే ఛాన్స్ ఉంది.

# మా అఖిల్ పెళ్లికి రండి

**• చంద్రబాబును ఆహ్వానించిన నాగార్జున**



అక్కినేని అఖిల్ పెళ్లి పీటలు ఎక్కే సమయం ఆసన్నమైంది. జూన్ 6న అఖిల్ ఏడడుగులు వేయబోతున్నట్టు తెలుస్తుంది. ఈ క్రమంలో నాగార్జున తన కుమారుడి వివాహానికి పలువురు సెలబ్రిటీలని ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నారు. ఇటీవల తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిని కలిసి తన కుమారుడి వివాహానికి రావాలని ఆహ్వానించిన నాగార్జున తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని కలిసారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో కలిసి తన చిన్న కొడుకు అఖిల్ వివాహానికి రావాల్సిందిగా చంద్రబాబును స్వయంగా ఆహ్వానించి వివాహ పత్రిక అందజేశారు. ఇక ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని కూడా నాగార్జున ఆహ్వానించనున్నట్టు తెలుస్తుంది. గతేడాది నవంబర్ నెలలో అక్కినేని అఖిల్, జైనబ్ రవ్జీ అనే అమ్మాయితో నిశ్చితార్థం జరగగా,ఆ విషయాన్ని నాగార్జున తన సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. ఇక పెళ్లి ఎప్పుడు జరుగుతుందా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో వారి వివాహం జూన్ 6న హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోలోనే జరగనున్నట్లు- సమాచారం. గతేడాది హీరో నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల వివాహం సైతం అదే స్టూడియోలో జరిగిన విషయం విదితమే. గతంలో అఖిల్.. శ్రియా భూపాల్ అనే యువతితో నిశ్చితార్థం జరుపుకున్నాడు. కాని పలు కారణాల వలన వారి బంధం పెళ్లి పీటల వరకు వెళ్లలేదు. ఇక కొన్నాళ్లుగా సింగిల్‌గా ఉన్న అఖిల్ జైనబ్ రవ్జీ అనే అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. కొంతకాలంగా ప్రేమలో ఉన్న వీరిద్దరు ఇప్పుడు పెద్దల సమక్షంలో పెళ్లి పీటలు ఎక్కనున్నారు. జైనబ్ ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రవ్జీ కుమార్తె. ఇక అక్కినేని అఖిల్ కొన్నాళ్లుగా మంచి హిట్ కోసం ఎదురు చూస్తున్నారు. లెనిన్ చిత్రంతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ చిత్రాన్ని కిశోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్నారు.ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. మూవీపై అంచనాలు భారీగానే ఉన్నాయి.




# శేఖర్ కమ్ములకు పెన్ బహూకరించిన చిరు

దర్శకుడు శేఖర్ కమ్ములపై చిరంజీవి ప్రశంసలు కురిపించారు. ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. పెన్నును బహుమతిగా ఇచ్చారు. తాను ఇండస్ట్రీక్రి వచ్చి 25 ఏళ్లు అయిన సందర్భంగా శేఖర్ కమ్ముల ఇటీవల చిరంజీవిని కలిసిన విషయం తెలిసిందే. కలలను వెంటాడితే విజయం తప్పకుండా మనల్ని ఫాలో అవుతుందని నమ్మకం ఇచ్చిన వ్యక్తి చిరంజీవి అని.. తన 25 ఏళ్ల ప్రయాణాన్ని ఆయన సమక్షంలో చేసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆ ఫొటోలనే ఇప్పుడు చిరు షేర్ చేశారు. మీలాంటి అభిమానులు ఉండడం నాకూ ఆనందమే. మీ ప్రస్థానానికి నేను స్ఫూర్తినిచ్చానని తెలిసి మరింత సంతోషించాను. మీ 25 ఏళ్ల జర్నీలో నేనూ భాగమైనందుకు గర్వంగా ఉంది. సున్నితమైన వినోదంతో పాటు సందేశాన్ని జోడిస్తూ ఆలోచనాత్మకంగా తీసే మీ సినిమాలంటే నాకు ఎంతో ఇష్టం. ఫిల్మ్ మేకింగ్‌లో మీ కంటూ ప్రత్యేకతను క్రియేట్ చేసుకున్నారు. మీరు ఇలాగే మరో 25 ఏళ్లు జనరంజకమైన సినిమాలు తీస్తూ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నాను అని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక సినిమాల విషయానికొస్తే.. చిరంజీవి ప్రస్తుతం 'విశ్వంభర'తో బిజీగా ఉన్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన 'కుబేర' విడుదలకు సిద్ధంగా ఉంది. ధనుష్, నాగార్జున ప్రధానపాత్రల్లో నటించిన ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది.





# 'కుబేర' నుంచి 'అనగనగా కథ' సాంగ్

శేఖర్ కమ్ముల డైరెక్షన్ లో వస్తున్న కుబేర ప్రమోషన్లలో జోరు పెంచేశారు. నాగార్జున, ధనుష్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాపై అంచనాలు బాగానే ఉన్నాయి. ఇప్పటికే భారీ ఈవెంట్ కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మూవీ గురించి చాలా విషయాలను పంచుకున్నారు. తాజాగా మూవీ నుంచి 'కుబేర' నుంచి 'అనగనగా కథ' సాంగ్ ను రిలీజ్ చేశారు. ఇందులో నాగార్జున, ధనుష్‌పైనే సాంగ్ సాగుతోంది. ఈ పాట ఒకింత ఆలోచించే విధంగానే కనిపిస్తోంది. రెండు పాత్రల స్వభావాలను, వారి పరిస్థితులను ఇందులో వివరించబోతున్నారు. రష్మిక ఇందులో హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే వచ్చిన ట్రైలర్ బాగానే ఆకట్టు-కుంది. ఇందులో ధనుష్ పాత్ర ఇం-టె-స్టింగ్ గా ఉంది. శేఖర్ కమ్ముల సినిమా అంటేనే ఒకింత డిఫరెంట్ గా, భావోద్వేగాలను తట్టి లేపేవిగా ఉంటాయి. ఈ సారి కూడా అలాంటి భావోద్వేగాల నేపథ్యంలోనే మూవీని తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమా జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. అనగనగా కథ పాటను చంద్రబోస్ లిరిక్స్ అందించగా.. హైడ్ కార్తి, కరీముల్లా పాడారు. ఈ సినిమాలో నాగార్జున, ధనుష్ పాత్రలు చాలా డిఫరెంట్ గా ఉండబోతున్నాయి. వీరిద్దరి కాంబోలో వస్తున్న మొదటి మూవీ కావడంతో అటు తమిళంలో, ఇటు తెలుగులో ఆసక్తిని రేపుతోంది. వారం ముందు వీరమల్లు, వారం తర్వాత కన్నప్ప సినిమాలు రాబోతున్నాయి.

# పవన్ అభిమానులకు మరో శుభవార్త

**• త్వరలోనే ఉస్తాద్ భగత్‌సింగ్ షూటింగ్**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కి టాలీవుడ్‌లో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన సినిమాల కోసం అభిమానులు కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తుంటారు. అయితే రాజకీయాల వలన పవన్ కళ్యాణ్ సినిమాలు కాస్త తగ్గించాడు. దాదాపు రెండేళ్ల క్రితం మేనల్లుడు సాయి దుర్గా తేజ్ తో కలిసి 'బ్రో అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. జూలై 28, 2023లో ఈ విడుదల అయ్యింది. ఆ తరువాత మళ్ళీ స్క్రీన్ మీద కనిపించలేదు పవన్. అయితే 'హరి హర వీరమల్లు'తో ఈ నెల 12న థియేటర్లలోకి రానున్నారు. మరోవైపు తాను కమిట్ అయిన ఓజీ చిత్ర షూటింగ్ కూడా శరవేగంగా జరిగేలా ప్లాన్స్ చేసుకున్నారు పవన్ .ఇప్పటికే ఓజీ చిత్ర రిలీజ్ డేట్ కూడా ప్రకటించారు. సెప్టెంబర్ 25న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుందని ఇటీవలే పోస్టర్ ద్వారా తెలియజేశారు. ఇక పవన్ కమిటైన మరో చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా గమనిస్తూ వస్తున్నారు. ఎట్టకేలకి దీనిపై హరీష్ శంకర్ క్లారిటీ- ఇచ్చారు.




కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ దర్శకుడు హరీశ్ శంకర్ మంగళవారం ఉదయం విఐపి విరామం సమయంలో దర్శించుకున్నారు. స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా... ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మీడియాతో హరీశ్ శంకర్ మాట్లాడుతూ... జూన్ రెండవ వారంలో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని తెలియజేశారు.

# అందాల ఆరబోతపై నెటిజన్ల ట్రోల్

**• ఘాటుగా సమాధానం ఇచ్చిన మాళవికా మోహనన్**

ఈ రోజుల్లో అందాల ముద్దుగుమ్మలు గ్లామర్ షో చేయడం మనం చూస్తూనే ఉన్నాం. సినిమా ఆఫర్స్ తగ్గిన సమయంలో నిత్యం అందాలు ఆరబోస్తూ రచ్చ చేస్తున్నారు. అయితే గ్లామర్ షో సమయంలో కొందరు దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు చేస్తుంటారు. ఈ క్రమంలోనే ఓ ముద్దుగుమ్మని దారుణంగా ట్రోల్ చేయడంతో ఆమె ఇచ్చిన సమాధానం అందరిని ఆశ్చర్యపరిచింది. నేను ఒక్క దానినే అందాలు ఆరబోయడం లేదు.. మిగతా హీరోయిన్స్ కూడా అదే చేస్తున్నారంటూ కామెంట్ చేసింది. ప్రస్తుతం ఈ అమ్మడి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మలయాళం, తమిళం, తెలుగు చిత్రాల్లో నటిస్తూ తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మాళవిక మోహనన్ నెటిజన్ల ట్రోల్స్‌కు గట్టిగా సమాధానం ఇచ్చింది. 2011లో మలయాళ సినిమా ద్వారా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఈ మలయాళీ ముద్దుగుమ్మ ఇప్పటివరకు 60పైనే సినిమాల్లో కథానాయికగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించి పేరు తెచ్చుకుంది. ఇటీవల ఈ భామ నటించిన రెండు మలయాళ చిత్రాలు తంకమణి , వన్స్ అపాన్ ఏ -టైమ్ ఇన్ కొచ్చి విడుదలై మంచి గుర్తింపును తీసుకువచ్చాయి. వరుస సినిమా ఆఫర్స్‌తో ఫుల్ జోరులో ఉన్న ఈ ముద్దుగుమ్మ అందాల వడ్డింపులో ఏ మాత్రం కాంప్రమైజ్ కావడం లేదు. తరచు తన గ్లామర్ షోతో రచ్చ చేస్తూనే ఉంటు-ంది. అయితే దీనిపై కొందరు నెటిజన్స్ ట్రోల్ చేశారు.